

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

మంగళవారం | 2 | డిసెంబర్ | 2025 | పేజీలు : 20


## రూ.130 కోట్ల అభివృద్ధి పనులకు

# కౌన్సిల్ ఆమోదం

మేయర్ అధ్యక్షతన బల్దియా సర్వ సభ్య సమావేశం

పాల్గొన్న శాసన మండలి,శాసనసభ్యులు కార్పోరేటర్లు







వరంగల్ టౌన్, డిసెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: 39 అంశాలకు, రూ.130 కోట్ల అభివృద్ధి పనులకు బల్దియా కౌన్సిల్ ఆమోదం తెలిపింది. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయంలో నగర మేయర్ గుండు సుధారాణి అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. సమావేశం లో శాసనమండలి సభ్యులు బస్వరాజ్ సారయ్య ,వరంగల్ (పశ్చిమ) శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కేఆర్ నాగరాజు మిగతా 2లో..



## ములుగు జిల్లాలో రెచ్చిపోతున్న

# మట్టి మాఫియా

ములుగు ప్రతినిధి, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లాలో మట్టి మాఫియా రెచ్చిపోతోంది. పర్యావరణానికి పెను ముప్పుగా మారుతున్నా పట్టించుకోకుండా ధనార్జనే ధ్యేయంగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. అనుమతులు లేకున్నా తమను ఎవరు ఏమంటారనే ధీమా తో ఈ దందా కొనసాగిస్తున్నారు. ఒకటి కాదు, మిగతా 7లో..

- అధికారుల కను సన్నల్లోనే అంటూ ప్రచారం..!
- మట్టిమాఫియా వెనుక ఉన్న నేత ఎవరు..?
- అనుమతులు లేకున్నా తరలింపు
- మాయమైన గుట్టలు
- పర్యావరణానికి పెను ముప్పు
- రాత్రి వేళల్లో సాగుతున్న దందా
- ఆగ్రహం వ్యక్తం చేస్తున్న ప్రజలు

---

## ఏసిబి అధికారి ముసుగులో వసూళ్లకు పాల్పడుతున్న ముఠాలోని ఐదుగురి సభ్యుల అరెస్టు

వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



6 లో

## యువతిపై దాడి

8లో..

# దశాబ్దాల కళ నెరవేరే దిశగా....

- ఏకగ్రీవంగా చల్వాయి గ్రామపంచాయతీ..!
- డిసిసి అధ్యక్షుని స్వగ్రామంలో ఏకగ్రీవం
- నాలుగు రోజులుగా ఏకగ్రీవం కోసం పైడాకుల అశోక్ ఆరాటం
- మంత్రి సీతక్క సహకారం.. పైడాకుల అశోక్ ప్రోత్సాహం
- కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి ఏకగ్రీవం
- మేజర్ గ్రామపంచాయతీలో అద్భుతం



7 లో



6 లో

## వనదేవతల చెంతకు పాలరాయి

శరవేగంగా కొనసాగుతున్న గద్దెల పునర్నిర్మాణం

## వరంగల్ లో నైపుణ్యాభివృద్ధి పథకాల అమలు, లోపాలపై పార్లమెంట్ లో ప్రశ్నించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య



# రూ.130 కోట్ల అభివృద్ధి పనులకు కౌన్సిల్ ఆమోదం

మొదటి పేజీ తరువాయి..

కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఇటీవల మృతి చెందిన ప్రముఖ సహజ కవి అందెశ్రీ తో పాటు మాజీ కౌన్సిలర్ బైరీ సాంబయ్య లకు కౌన్సిల్ లో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిల్ సమావేశాన్ని ఉద్దేశించి మేయర్ మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశానికి హాజరైన గౌరవ ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు అధికారులు అందరికీ క్రిస్మస్, నూతన సంవత్సర, సంక్రాంతి పండుగల శుభాకాంక్షలు తెలిపారు.ఇటీవల మొంథా తుఫాన్ వరదల వల్ల వరంగల్ మహా నగరపాలక సంస్థలోని కాలనీలు జలదిగ్బంధంలో



ఉన్నాయని తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుటాహుటిన ఏరియల్ సర్వే నిర్వహించి వరంగల్ నగరానికి చేరుకొని పలు ప్రాంతాల్లో వరద బాధిత కుటుంబాలను ప్రత్యక్షంగా కలుసుకొని వారికి ఆర్థిక భౌతిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అండగా ఉన్నదని ధైర్యం కల్పించినట్లు తెలిపారు.వరదల్లో నష్టపోయిన ఓరుగల్లు నగర ప్రజలకు సహాయం చేస్తానని ఇచ్చిన మాటను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిలుపుకొన్నారని పేర్కొన్నారు. వరద వల్ల దెబ్బతిన్న ఒక్కొక్క ఇంటికి 15 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేయాలని ఉత్తర్వులు జారీ చేసినట్లు చెప్పారు. దినితోపాటుగా వరద బాదిత కుటుంబాలకు ఒక నెల రేషన్ అదనంగా మంజూరు చేశారని పేర్కొన్నారు. గ్రేటర్ వరంగల్ లోని 6400 మంది కుటుంబాలు ఆర్థిక సహాయం పొందిన కుటుంబాల తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి వరంగల్ మహా నగర ప్రజల పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వరద ముంపు తప్పించేందుకు, నగర ప్రజల ఇబ్బందులను శాశ్వత పరిష్కారం దిశగా దీర్ఘకాలిక ప్రణాళికలు సిద్ధం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించినట్లు తెలిపారు.వారి ఆదేశాల మేరకు ప్రణాళికలు సిద్ధం చేశామని,త్వరలోనే వరద ముంపు శాశ్వత నివారణ పనులు ప్రారంభం కానున్నాయని పేర్కొన్నారు. గత 15 ఏళ్లుగా ఏర్పడుతున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు కృషి చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, రాష్ట్ర రెవిన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి , వరంగల్ ఉమ్మడి జిల్లా మంత్రి , పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డికి, గౌరవ రాష్ట్ర అటవీ పర్యావరణ దేవదాయ శాఖ మంత్రి , జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న శాసన సభ్యురాలు కొండ సురేఖ కు, రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క కు ఎంపీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలకు ధన్యవాదాలు తెలిపారు. అమృత 2.ఓ పథకం ద్వారా వరంగల్ నగరానికి 551 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు. నిధులతో రానున్న 20 ఏళ్ల అవసరాలకు అనుగుణంగా తాగు నీటి సరఫరా పనులు 24/7 నీటి సరఫరా పనులకు డి.పి.ఆర్.లు సిద్ధమవుతున్నాయని , వరంగల్ నగర ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించడమే లక్ష్యంగా పనులు చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. నగరంలో తాగునీటి ఎద్దడి లేకుండా ఏళ్ల అవసరాలు ముందే గుర్తించి పనులు చేపట్టేందుకు నిర్ణయించడం జరిగిందన్నారు. పనులు పూర్తయితే వరంగల్ నగర ప్రజలకు రోజు తాగునీటి సరఫరా, వ్యాపార వాణిజ్య కనెక్షన్లకు ప్రతిరోజు నీటి సరఫరా చేసేందుకు అవకాశం ఉంటుందన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నగర అభివృద్ధి పథకం కింద వరంగల్ మహా నగర పాలక సంస్థకు ప్రతిపాదనలు పంపిన తదుపరి 50 కోట్ల రూపాయలు నిధులు మంజూరు చేశారని తెలిపారు.భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టుటకు రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని పేర్కొన్నారు. 50 కోట్ల రూపాయల నిధులతో నగరానికి బహులార్ధకంగా ఉపయోగపడే పనులు ప్రతిపాదించడం జరుగుతోందని,

వరంగల్ మహా నగరాన్ని చెత్త రహిత నగరంగా తీర్చిదిద్దడానికి అడుగులు పడ్డాయన్నారు. 66 డివిజన్లలో ఇళ్ల వద్దనే తడి పొడి చెత్తను వేరు చేసేందుకు 198 మంది వాలంటీర్లను ఏర్పాటు చేస్తున్నామని , ప్రతి ఇంటికి వెళ్లి తడి పొడి చెత్త సేకరణ పై ప్రజల్లో అవగాహన కల్పించి చెత్త సేకరణకు తోడ్పడుతారని తెలిపారు. కౌన్సిల్ లో దిన్ని లాంచనంగా ప్రారంభించుకుంటున్నమని తెలిపారు. చెత్త శుద్ధికరణకు ముందడుగు వేసినట్లు చెప్పారు. 100 టీపీడీ సామర్థ్యం గల బయోమిథనైజేషన్ ప్లాంట్ ఏర్పాటుకు ఆర్ ఎస్ పి పద్దతిలో టెండర్లు పిలవడం జరిగిందన్నారు. 100 టీపీడీ చెత్తను శుద్ధి పరిచేందుకు కేంద్రాలు ఉపయోగ పడతాయని అన్నారు. నగరంలోని ప్రధాన రోడ్లు, కూడళ్లలో చెత్త తరలింపుకు ప్రత్యేక ప్రణాళిక సిద్ధం చేయడం జరిగిందన్నారు. ఇంటింటికి చెత్త సేకరణ చేసే స్వచ్ఛ ఆటోలకు రూట్ ఆప్టిమైజేషన్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా చెత్త వాహనాల పనితీరును పరిశీలించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేశామన్నారు. నగరంలో చెత్త వేసే ప్రదేశాలకు ప్రత్యేక ప్రణాళికలు చేపట్టడం జరిగిందన్నారు. వరంగల్ మహానగరాన్ని క్లీన్ అండ్ గ్రీన్ సిటీగా



తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు అమలు చేసినట్లు చెప్పారు. దేశంలో శుభ్రత నగరాలుగా పేరుగాంచిన ఇండోర్, జైపూర్లను ఇటీవల మేయర్ కార్పొరేటర్ బృందం అధికారులతో కలిసి సందర్శించడం జరిగిందన్నారు. అక్కడ అమలు చేస్తున్న విధానాలను పరిశీలన చేయడం జరిగిందని తెలిపారు. ఇండోర్ సిటీలో అమలవుతున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ విధానాలను వరంగల్లో కూడా అమలు చేయడం జరుగుతుందన్నారు. వరదల వల్ల ప్రభావితమైన ప్రాంతాల్లో అత్యవసర పనుల నిమిత్తం ప్రతి డివిజన్ కు 5 లక్షల రూపాయలు మంజూరు చేయడానికి కౌన్సిల్లో ప్రతిపాదిస్తున్నట్లు తెలిపారు. ఇటీవల భారీ వర్షాల కారణంగా నగరంలో వరద ముంపులో చిక్కుకున్న ప్రజలను రక్షించడంతోపాటు వారి సహాయార్థం విస్తృత సేవలు అందించేందుకు సహకరించిన కొండ సురేఖ కు, ఎంపీ ఎమ్మెల్సీ ఎమ్మెల్యేలకు, అధికారులందరికీ కార్పోటర్లకు, ప్రజా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు . వరద ముంపు లో విస్తృతమైన సేవలు అందించిన పారిశుద్ధ్య సిబ్బందికి,



డ్రైవర్లకు ప్రోత్సాహకంగా వెయ్యి రూపాయల చొప్పున అందజేయడం జరిగిందన్నారు. హార్టికల్చర్ విభాగంలో పనిచేసే సిబ్బంది గెజిట్ నోటిఫికేషన్ ప్రకారంగా మలేరియా విభాగ సిబ్బందికి పెంచిన విధంగా చెల్లించడం జరుగుతుందని, జవాన్ లు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడమే కాకుండా వారికి కూడా స్కిల్ లేబర్ కింద కౌన్సిల్ ద్వారా అప్రూవల్ తీసుకుని ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేతనాలు చెల్లించడం జరుగుతుందని తెలిపారు. బల్దియాకు చెందిన భారీ వాహనాలు నడిపే సిబ్బందికి వేతనాలు పెంచడం జరుగుతుందని వర్షాకాలంలో సిబ్బందికి రెయిన్ కోట్ లు అందించడం, చలికాలంలో స్వెట్టర్ లు , వేసవి కాలంలో టోపీలు అందిస్తున్నట్లు తెలిపారు. విధి నిర్వహణలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికులకు కార్పొరేషన్ తరపున చేయూత అందిస్తున్నామని, అంతేకాకుండా ప్రభుత్వం తరపు నుండి కూడ నష్టపరిహారం అందేలా ప్రభుత్వానికి లేఖ రాశామని తెలిపారు.పారిశుద్ధ్య సిబ్బంది ఆరోగ్య పరిరక్షణకు కార్పొరేట్ ఆసుపత్రులతో సమన్వయం చేసుకుంటూ అన్నిరకాల పరీక్షలు నిర్వహించడంతో పాటు మల్టీస్పెషాలిటీ ఆసుపత్రుల సహకారంతో పారిశుధ్య సిబ్బందికి సంపూర్ణ వైద్య శిబిరాలుఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు.సాస్కి పథకం లో భాగం గా చారిత్రాత్మక నేపథ్యం కలిగిన వరంగల్ నగరం లో పురాతత్వ విధానాలను ప్రోత్సహించి అభివృద్ధి చేయాలని, నైబర్ హుడ్ ప్రణాళిక అంశం లో పాదచారులు నడిచే మార్గాలను అభివృద్ధి చేయడం, మౌలిక వసతులను కల్పించడం, ప్రజలకు రక్షణ కల్పించే చర్యలు చేపట్టడం తో పాటు సీసీటీవీ కెమెరాల ఏర్పాటు పార్కుల అభివృద్ధి, ఓపెన్ స్పేస్ లను అభివృద్ధి చేయడం స్పాంజ్ పార్క్ ఏర్పాటు, సిటీ గ్రీన్ కార్యక్రమం లో భాగం గా నగరం లో 50 ఎకరాల్లో పచ్చదనాన్ని పెంపొందించడం తో పాటు నగరం లోగల చారిత్రాత్మక పురాతన బావులను పునరుద్ధరించే అంశాలతో బల్దియా పరిధిలోని అన్ని నియోజకవర్గాలకు పథకం అమలయ్యేలా ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి హైదరాబాద్ తర్వాత రెండో అతి పెద్ద నగరం గా వరంగల్ కు ప్రాధాన్యం ఇచ్చి ఇతోధికం గా నిధులు మంజూరు చేస్తున్నారని కానీ అధికారుల తీరు బాగాలేదని తెలిపారు. విభాగాల మధ్య సమన్వయం లేకపోవడం బాధాకరమన్నారు. గ్రీవెన్స్ లో స్థానికులు ఇచ్చిన ఫిర్యాదులు పరిష్కారానికి నోచుకోకపోవడం సరి కాదని, టౌన్ ప్లానింగ్ అధికారులు తమ పని తీరు లో మార్పు రావాలని, ప్రజా ప్రతినిధులుగా ప్రజల సమస్యల పరిష్కారానికి లేఖలు రాస్తే స్పందన కరువైందని తెలిపారు. సుదీర్ఘ కాలం రాజకీయాల్లో ఉన్న తనకు ఇలాంటి పరిస్థితులు ఎదురవుతున్నాయని మంత్రుల స్థాయి లో వేగం గా అనుమతులు పొందుతున్న నగరం లో అనుమతులకు అడ్డంకులు ఎదురవుతున్నాయని అన్నారు. వరంగల్ (పశ్చిమ)నియోజక వర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ కార్పొరేషన్ కు సంబంధించి గత 10 సంవత్సరలో జరిగిన అభివృద్ధి కేవలం 2 సంవత్సరాలలో అభివృద్ధి జరిగిందని గమనించాలని అన్నారు. ఎవరికైన అనుమానాలు ఉంటే తీసుకెళ్లి చూపించడానికి సిద్ధం అని ,నగరం లో వరదలు వచ్చాయని 24 గంటల్లో ముఖ్యమంత్రిని తీసుకు వచ్చి ఇంటికి రూ.15 వేలు ఇవ్వడానికి చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. సోమవారం నుండి అట్టి డబ్బు అకౌంట్ లో జమ అవుతాయని, వరదలు వచ్చినపుడు వాగ్దానాలు ఇచ్చి ఎగ్గొట్ట లేదని ఆర్థిక పరిస్థితి ఆశాజనకం గా లేకున్న నగర అభివృద్ధికి పెద్ద పీఠ వేస్తున్నామని పేర్కొన్నారు. ఎయిర్పోర్ట్ కు సైతం భూసేకరణ పూర్తి కావడం జరిగిందని ,అండర్ గ్రౌండ్ డ్రైనేజీ కూడా డి పి ఆర్ సిద్ధం అయ్యి త్వరలో టెండర్ దశకు వెళ్లనుందని స్వల్ప కాలం లోనే అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు మొదలు



కానున్నాయని తెలిపారు. ఎయిర్ పోర్ట్ కు తక్షణ అవసరం కింద భూ సేకరణకు రూ.208 కోట్లు ముఖ్యమంత్రి మంజూరు చేశారని,ఇందుకోసం నగరానికి చెందిన ఎం పి, ఎమ్మెల్యేలు ప్రజాప్రతినిధులు అందరూ కలిసి ఢిల్లి వెళ్ళి మంత్రిని కలిశామని గుర్తు చేశారు.పార్టీలకు అతీతం గా తాము డివిజన్ ల అభివృద్ధికి నిధులు కేటాయి స్తున్నామని అన్ని పార్టీల కార్పొరేటర్లు సమన్వయం తో నగరాభివృద్ధికి కలిసి పని చేయాలని, అభివృద్ధి పనులను ఒక దాని తర్వాత మరొకటి చేసుకుంటూ వస్తున్నామని ఇది నిరంతర ప్రక్రియ అని అన్నారు. గతంలో డివిజన్ అభివృద్ధి కి రూ.50 లక్షలు ఇచ్చేవారని ప్రస్తుతం రూ. 2 లేదా 3 కోట్లు ఇస్తున్నామని అన్నారు. కార్పొరేషన్ లోని టౌన్ ప్లానింగ్ విభాగాన్ని .ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందని కేవలం నోటీసులకు పరిమితం అయ్యారని వారి వల్ల కార్పొరేషన్ కు నష్టం వాటిల్లుతుందని అసహనం వ్యక్తం చేశారు. వర్ధన్నపేట శాసన సభ్యులు కె ఆర్ నాగరాజు మాట్లాడుతూ ఓపెన్ ప్లాట్ ఓనర్ లకు నోటీసులు ఇచ్చి నీరు నిలవకుండా చూడాలని, తద్వారా డెంగ్యూ మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ఉంటాయని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం హాం రోడ్లను అభివృద్ధి చేసే కార్యక్రమాలను ముఖ్యమంత్రి తీసుకురావడం జరిగిందని వారికి వరంగల్ ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలిపారు. కాంట్రాక్టర్లు ఆర్థిక మాంద్యం తో ఇబ్బందులు పడుతున్న దృష్ట్యా వారికి బ్యాంకు లోన్లు ఇచ్చే విధం గా తీసుకువచ్చారని, వడ్డేపల్లి చర్చ్ వద్ద గల పాత రోడ్డు ను గొలుసుకట్టు తండా కు అనుసంధానించేలా చూడాలని పేర్కొన్నారు. తన నియోజక వర్గ పరిధి లో కొంత మంది కాంట్రాక్టర్లు పనులు చేయకుండా పెండింగ్ లో ఉంచారని వారికి నోటీసులు ఇచ్చి బ్లాక్ లిస్ట్ లో పెట్టాలని తెలిపారు. తుఫాను వల్ల 55,56 డివిజన్ లతో పాటు 57 వ డివిజన్ సమ్మయ్య నగర్ ప్రాతం తీవ్ర ప్రభావానికి గురికావడం జరిగిందని, తీవ్ర నష్టం కూడా జరిగిందని సుమారు 150 , 200 కార్లు ప్రవాహంలో కొట్టుకుపోయాయని, అక్కడ స్థానికం గా గ్రిల్స్ ఏర్పాటు సరిగా లేదని ఇరిగేషన్ అధికారులు మున్సిపల్ కార్పొరేషన్ నుండి ఇంజనీరింగ్ అధికారులను నియమించి సమన్వయం చేసేలా చూడాలని అన్నారు. వడ్డేపల్లి చెరువు నుండి వచ్చే వరద నీరు వెళ్ళిపోవడానికి శాశ్వత పరిష్కారం చూపాలని ఇంత కంటే ఎక్కువ వరద నీరు వచ్చిన తట్టుకునేలా సైడ్ వాల్ లు నిర్మించాలని, మేడారం జాతర సందర్భం గా 3 వ డివిజన్ నుండి ఆరేపల్లి వరకు ఉన్న రోడ్డు ను పూర్తి చేసి ఆరేపల్లి వద్ద జంక్షన్ ఏర్పాటు చేసి ఈ ప్రాంతం లో వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.

నగరంలో కుక్క లు కోతుల సమస్యను పరిష్కరించడానికి కృషి చేస్తున్నామని, కోతుల సమస్య పరిష్కారానికి ఇటీవల టెండర్ పిలిచి ఒక్కో కోతిని పట్టుకోవడానికి రూ.520 చెల్లించేలా ఖరారు చేశామని కమిషనర్ బాజ్ పాయి తెలిపారు. నగర వ్యాప్తం గా సుమారు 28 వేల వీధి కుక్కలు ఉన్నాయని బల్దియా నుండి అదనం గా మరో ఏ బి సి సెంటర్ ను ఏర్పాటు చేశామని తెలిపారు. కుక్కల సంతతి పెరగకుండా రేబిస్ వ్యాధి సంక్రమించకుండా వాటికి ఇంజెక్షన్లు ఇస్తున్నామని, ఇటీవల కోర్టు ఆదేశాల మేరకు జన సమూహ ప్రాంతాలైన హాస్పిటల్లు రైల్వే బస్ స్టేషన్ ప్రాంతాల్లో కుక్క లు లేకుండా ఊరి బయట షెల్టర్ లు ఏర్పాటు చేయాలని సూచించిందని ఇందుకోసం ఊరి బయట స్థలాలను అనేషించాల్సిన అవసరం ఉందని తెలిపారు. సమావేశం అనంతరం ప్రజల సమస్యలను పరిష్కరించడానికి రూపొందించిన 'మై జీ డబ్ల్యూ ఎం సి ఆప్' తో పాటు తడి పొడి చెత్తను వేరుగా అందించడానికి వీలుగా ప్రజల అవగాహన కోసం రూపొందించిన వాల్ పోస్టర్ ను మేయర్ శాసన సభ్యులు కమిషనర్ లు సంయుక్తం గా ఆవిష్కరించారు. సమావేశం లో కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ ,డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్ తో పాటు బల్దియా ఇంజనీరింగ్, శానిటేషన్, హార్టికల్టర్ టౌన్ ప్లానింగ్, విపత్తు ప్రతిస్పందన విభాగ ఉన్నతాధికారులతో పాటు ఎన్ పి డి సి ఎల్, పబ్లిక్ హెల్త్ విభాగాల ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఐఎంఏ ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం

**ఎయిడ్స్ సోకిన వారికి అండగా ఉండి ధైర్యం ఇవ్వాలి**

**అవగాహన లేకుండా అన్ ప్రొటెక్ట్ సెక్స్ చేయకూడదు**

**నర్సంపేట ఐఎంఏ అధ్యక్షుడు డాక్టర్ వి.ఎం జయుడు**







నర్సంపేట డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): అంతర్జాతీయ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణంలో ఐఎంఏ అధ్యక్షుడు,వివిఎన్ఆర్ హాస్పిటల్స్ అధినేత డాక్టర్ వివిఎం జయుడు అధ్యక్షతన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించగా ఈ కార్యక్రమానికి గీతాంజలి డిజి స్కూల్ విద్యార్థులు ఎస్సార్ ఒకేషనల్ కాలేజ్ విద్యార్థులు పాల్గొని వరంగల్ రోడ్ కూడలి నుండి బయలుదేరి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లరు. ఈ సందర్భంగా ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ వివిఎం జయుడు మాట్లాడుతూ సరియైన అవగాహన లేక 99 శాతం మంది యువత అట్రాక్షన్కు లోనై క్షణికావేశంలో శారీరక సంబంధాలు పెట్టుకుంటున్నారు.రక్షణ లేని సెక్స్ వల్ల వ్యక్తిగత జీవితనాశననికి,కుటుంబ నాశనానికి,దేశ నాశనానికి బాధ్యులు అవుతున్నారని అన్నారు. ఎయిడ్స్ అనేది 98 శాతం అన్ ప్రొటెక్ట్ సెక్స్ వల్ల వస్తుందని ఎక్కువగా యువతి యువకులు సెక్స్ సంబంధాలు తెలియని వారితో పెట్టుకోకూడదని ఒకవేళ తప్పనిసరి పరిస్థితుల్లో పెట్టుకోవాల్సి వస్తే కాండమ్స్ వాడాలన్నారు. ఎందుకంటే ఈ వ్యాధి సంక్రమించిన తర్వాత దాదాపు 5 నుండి 6 సంవత్సరాలు మాత్రమే బ్రతికే అవకాశం ఉందని మందులు వాడిన 10 సంవత్సరాల కంటే ఎక్కువ బ్రతకలేరని తెలిపారు. అంతేకాకుండా హాస్పిటల్స్,ఆర్ఎంపి వద్ద జాగ్రత్తగా ఉండాలని ఒకరికి వాడిన నిడిల్స్ మరొకరికి వాడడం వల్ల ఈ వ్యాధి ఒకరి నుండి మరొకరికి సంక్రమించే అవకాశం ఉందని అన్నారు. అదేవిధంగా సెలూన్ షాపులలో సేవింగ్ చేసుకునేటప్పుడు మరింత జాగ్రత్త వహించాలని ఒకరికి వాడిన బ్లేడును మరొకరికి వాడడం వల్ల కూడా ఈ వ్యాధి సంక్రమించే అవకాశం ఉందనారు. ముఖ్యంగా హెచ్ఐవి,ఎయిడ్స్ సోకిన వారిని సమాజం నుండి వెలు వేయకూడదని వారికి మనం రక్షణగా నిలవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఐఎంఏ ట్రెజరర్ డాక్టర్ మనోజ్ లాల్ ఎగ్జిక్యూటివ్ మెంబర్లు డాక్టర్ ఉదయ్ సింగ్,డాక్టర్ జగదీష్ లు పాల్గొన్నారు

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అకాడమిక్ ఆడిట్



తొర్రూర్ డిసెంబరు 1 మేజర్ న్యూస్ (సూర్య): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ బి రాములు అధ్యక్షతన, కమిషనర్ ఆఫ్ కాలేజీ ఎట్ ఎడ్యుకేషన్ అకాడమిక్ ఆడిట్ టీం ఆధ్వర్యంలో2022-232023-24 విద్యా సంవత్సరముల అకాడమిక్ ఆడిట్ నిర్వహణ జరిగింది. సోమవారం 1 డిసెంబర్ 2025న ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూరు నందు అకాడమిక్ ఆడిట్ జరిగింది. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. బి. లక్ష్మణ్ నాయక్ మరియు కాకతీయ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల హనుమకొండ సీనియర్ అద్యాపకులు డాక్టర్ ఎల్. సత్యనారాయణ గారల ఆధ్వర్యంలో అకాడమిక్ ఆడిట్ జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఎగ్జిట్ మీట్ కార్యక్రమంలో మహబూబాబాద్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ... గ్రామీణ నేపథ్యం ఉన్న విద్యార్థులకు విద్యతోపాటు వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడే విధంగా విద్యా బోధన జరగాలని, ఆ దిశగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల తొర్రూర్ ఉన్నత విద్యా లక్ష్యాలను గ్రామీణ ప్రాంత విద్యార్థినీ విద్యార్థులకు అందించడంలో సఫలీకృతం అయిందని అధ్యాపకులు చక్కటి నైపుణ్యత కలిగి విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారని రికార్డుల పరిశీలన అనంతరం అధ్యాపకులను అభినందించారు. విద్యార్థులు డ్రాప్స్ కాకుండా అన్ని విధాల విద్యార్థుల యొక్క పురోభివృద్ధికి అధ్యాపకులు దోహదపడాలని సూచించారు. కాలేజీ అభివృద్ధికి, నాక్ గుర్తింపు కొరకు అందరి సమిష్టి కృషి వల్ల సాధించుకోవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక బృందం వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ .శాంతి కుమార్, రవీంద్రారెడ్డి, డాక్టర్ సునీల్, డాక్టర్ వాల్యా నాయక్ ,శ్రీనివాస్, వెంకన్న, నాగేష్ బాబు, డాక్టర్ విజయ్, సోమేశ్వర్, రాజేష్, రాజేందర్ రెడ్డి, మహిళా అధ్యాపకులు డాక్టర్ శారద డాక్టర్ కిరణ్ మై డాక్టర్ రజిత డాక్టర్ రాధిక దుర్గాభవాని హిమబిందు షహనాజ్ బేగం తదితరులు పాల్గొన్నారు.



# కారుకు గుడ్‌బై చెప్పి కాంగ్రెస్ లోకి

**ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి సమక్షంలో**

**కాంగ్రెస్ కండువాలు కప్పుకున్న కార్యకర్తలు**



తొర్రూర్ డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): తొర్రూరు పట్టణానికి చెందిన టిఆర్ఎస్ కార్యకర్తలు పార్టీకి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. పాలకుర్తి నియోజకవర్గం శాసనసభ్యులు మామిడాల యశస్వినీ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. తొర్రూరు పట్టణ కేంద్రంలో వడ్డెర కాలినికి చెందిన అలకుంట్ల వెంకన్న ఆధ్వర్యంలో సుమారు 100 మంది టిఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ లో చేరడం జరిగింది. ఈ చేరికలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారయణ, మండల అధ్యక్షుడు గిరగని కుమారస్వామి,తొర్రూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలివేరు బాలరాజు, ఏఎంసి వైస్ చైర్మన్ అనుముల మల్లారెడ్డి, మాజీ దేవస్థాన చైర్మన్ చిలువేరు కృష్ణమూర్తి, ఓ బి సి సెల్ స్టేట్ కో కోఆర్డినేటర్ పులి గణేష్, పసులది ఐలయ్య, బత్తోజు రామస్వామి, బొమ్మిశెట్టి ఎల్లయ్య, బొమ్మిశెట్టి ఐలయ్య, వల్లేపు మల్లయ్య, బొమ్మిశెట్టి శ్రీను, బొమ్మిశెట్టి కుమార్, పులి భాస్కర్,గ్రామ ముఖ్య కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



పరకాల, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం సంగెం మండలం బాలు నాయక్ తండా గ్రామం నుండి బిఆర్ఎస్ ఎస్టీ సెల్ అధ్యక్షులు వాంకుడోత్ తిరుపతి, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు బానోతు శ్రీను, బానోతు బాలు పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాధారణంగా ఆహ్వానించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా కృషి చేయాలని, పాత కొత్త తేడా లేకుండా అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయాలని పిలుపునిచ్చారు. కష్టపడ్డా ప్రతి ఒక్కరికి పార్టీ అండగా ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీలోకి చేరిన వారిలో బానోతు వీరు, బానోతు రాజు, బుజేందర్, వెంకటేష్, గోపి, బద్రు, మోహన్ తో పాటు సుమారు 30 మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు.

# ధర్మసాగర్ లోని విజయ డెయిరీని సందర్శించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్

ధర్మసాగర్ రూరల్, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: ధర్మసాగర్ లోని విజయ డెయిరీ పాల శీతలీకరణ కేంద్రం ను సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సందర్శించారు. డెయిరీ యూనిట్ లో ఎంత కెపాసిటీ తో పాల శీతలీకరణ చేస్తున్నారని, నాణ్యత పరీక్షలు, ఏయే గ్రామాల నుండి పాల సేకరణ చేస్తున్నారని, యూనిట్ పరిధిలో ఎన్ని బీఎంసీయూలు ఉన్నాయనే వివరాలను కలెక్టర్ అడగగా విజయ డెయిరీ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ శ్రవణ్ కుమార్ యూనిట్ 2008 లో 3000 లీటర్ల కూలింగ్ కెపాసిటీ తో స్థాపించారని, ప్రస్తుతం ధర్మసాగర్, వేలేరు మండలాల లోని 20 గ్రామాల నుంచి రోజు 1700 లీటర్ల పాల సేకరణ జరుగుతుందని తెలిపారు. వివిధ గ్రామాల నుంచి ఇక్కడికి చేరుకున్న పాలను శీతలీకరణ చేసిన తరువాత ప్రతిరోజు పాలను హనుమకొండ అలంకార్ జంక్షన్ లోని





సమీపంలో ఉన్న విజయ డెయిరీ ప్లాంట్ కి తరలించి ప్రాసెసింగ్ చేసి, ప్యాకెట్ ల రూపంలో వినియోగ దారులకు అందించడం జరుగుతుందని కలెక్టర్ కు వివరించారు. అదేవిదంగా పాడి రైతులకు చెల్లిస్తున్న పాల బిల్లుల విధానం, చెల్లింపుల ప్రక్రియపై సమగ్ర సమాచారాన్ని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. యూనిట్ కు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ పరిశీలించారు. బీఎంసీయూ పరిధిలోని పాల సొసైటీ అధ్యక్షులు ,పాడి రైతులతో కలెక్టర్ మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై జిల్లా కలెక్టర్ కు రైతులు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డీఆర్డీవో మేన శ్రీను, మేనేజర్ నాయక్, సొసైటీ అధ్యక్షులు సురేందర్, మహేందర్, బిక్షపతి, సతీష్, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.



## నిర్ణీత గడువులోపు అభివృద్ధి పనులను పూర్తి చేయాలి

### అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలన

### జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్



తాడ్వాయి డిసెంబర్ 01మేజర్ న్యూస్ సూర్య : సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులు నిర్ణీత గడువు లోపు శరవేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్ అధికారులను ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టర్ ,ఆర్డీవో వెంకటేష్ తో కలసి సమ్మక్క సారలమ్మ జాతర అభివృద్ధి పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.జిల్లా కలెక్టర్ విఐపి, వివిఐపి పార్కింగ్ స్థలాలను రహదారులను,గద్దెల ప్రాంగణ అభివృద్ధి పనులు, రెడ్డిగూడెం అంతర్గత రహదారులను వాటి పనుల పురోగతిని ఆర్డీవో వెంకటేష్ ను అడిగి తెలుసుకున్నారు.నిర్ణీత గడువులోపు పనులను పూర్తిచేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఈ ఈ అజయ్ కుమార్, డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు,ఇతర శాఖలకు అధికారులు తదితరులు పాల్గొన్నారు

## విధులను అంకితభావంతో నిర్వహించాలి

### వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

### ఎన్నికల నిర్వహణలో భాగంగా నోడల్ అధికారుల పని తీరుపై కలెక్టర్ సమీక్ష



వరంగల్, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో భాగంగా జిల్లాలో నియమించిన నోడల్ అధికారుల పనితీరు పై జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సోమవారం నోడల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.సమావేశంలో ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పక్షపాతంగా జరిగేలా ఎన్నికల నోడల్ అధికారులు వారికి కేటాయించిన ఎం సి సి, ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, ఎం సి ఎం సి తదితర నోడల్ అధికారులు వారికి కేటాయించిన విధులను అంకితభావంతో నిర్వహిస్తూ ఎప్పటికప్పుడు నివేదికలు పంపాలని ప్రత్యేకంగా సూచించారు. మొదటి విడత నామినేషన్లు పూర్తి అయి స్క్రూటీని జరుగుతుందని, అదేవిధంగా రెండో విడత నామినేషన్లు మొదలైనట్లు తెలిపారు. జిల్లాలో మూడు విడతలుగా కొనసాగుతున్న గ్రామ పంచాయతీ, వార్డ్ మెంబర్ల రెండవ సాధారణ ఎన్నికల ప్రక్రియ అంతయు డిసెంబర్ 17 వరకు కొనసాగుతుందని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యేవరకు నిరంతరం సంసిద్ధంగా ఉంటూ ఎలాంటి లోపాలు లేకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు . సమీక్ష సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, డిపిఓ కల్పన సంబంధిత ఎన్నికల నోడల్ అధికారులు, సంబంధిత విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## కోట గుళ్ళు దేవాలయానికి వెండి తీర్థ గంగాళం వితరణ



గణపురం రూరల్ డిసెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య :ప్రసిద్ధిగాంచిన చారిత్రక సంపద కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లు దేవాలయానికి గోదావరిఖనికి చెందిన మడ్డికవిత, భూమేష్ గౌడ్ దంపతులు స్వామివారికి రూ. 15 వేలతో వెండి తీర్థ గంగాళాన్నీ బహుకరించారు.ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూ జా కార్యక్రమాల అనంతరం అర్చకులు జూలపల్లి నాగరా జు వారికి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఆలయానికి తీర్థ గంగాళాన్నీ అందజేసిన భూమేష్, కవిత దంపతులకు కోటగుళ్ళు పరిరక్షణ కమిటీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపింది.





## నామినేషన్ ప్రక్రియను పరిశీలించిన ఆదనపు కలెక్టర్

జనగామ జిల్లా సూర్య ప్రతినిధి, డిసెంబర్ 01, మేజర్ న్యూస్: జనగామ , నర్మెట్ట మండలాల్లో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియను అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సోమవారం పరిశీలించారు.మొదటగా జనగామ మండలంలోని వడ్లకొండ గ్రామ పంచాయతీ నామినేషన్ కేంద్రాన్ని పరిశీలించి, దరఖాస్తుల స్వీకరణ, పత్రాల పరిశీలన, నామినేషన్ రిజిస్టర్లు, వీడియో రికార్డింగ్, భద్రతా చర్యల అమలు వంటి అంశాలను సమగ్రంగా తనిఖీ చేశారు.తదుపరి నర్మెట్ట మండలంలోని హన్మంతపూర్ క్లస్టర్ నామినేషన్ కేంద్రాన్ని సందర్శించి, ఎన్నికల ఏర్పాట్లు, అభ్యర్థుల నామినేషన్ స్వీకరణ ప్రక్రియ, సిబ్బంది సమన్వయం, నియమావళి అమలు వంటి అంశాలను పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణలో ఏ చిన్న లోపం జరగకుండా సంబంధిత విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియను అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని సూచించారు. కార్యక్రమం లో ఎస్ డి సి సుహాసిని, ఎంపీడీఓ లు, ఎంపీ ఓ లైన్ డిపార్ట్మెంట్ అధికారులు పాల్గొన్నారు.



# నామినేషన్ల స్వీకరణలో పొరపాట్లకు తావు ఉండకూడదు

## కలెక్టర్ డాక్టర్ సత్య శారద

నల్లబెల్లి, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్‌జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద సూచించారు. గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని దుగ్గొండి మండలంలోని శివాజీ నగర్ లతో పాటు నల్లబెల్లి మండల కేంద్రంలో, రేలకుంట గ్రామ పంచాయతీలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, మొదటి అంకమైన



నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాల లో అందుబాటులో ఉన్న సదుపాయాలు పరిశీలించారు. రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవుతుందని, అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్త వహించాలన్నారు. ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని, అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు. ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామినేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి, ఆర్డీఓ ఉమారాణి, స్థానిక అధికారులు పాల్గొన్నారు.




# నామినేషన్ ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

## ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రవి కిరణ్

జనగామ జిల్లా సూర్యప్రతినిధి, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: నామినేషన్ ప్రక్రియ సజావుగా సాగాలని ఎన్నికల జనరల్ అబ్జర్వర్ రవి



కిరణ్ అన్నారు. జనగామ మండలం శామిర్పేట్, బచ్చన్నపేట, పొచ్చన్నపేట గ్రామ పంచాయతీ కార్యాలయం లో జరుగుతున్న పంచాయతీ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ ని సోమవారం జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎన్నికల అబ్జార్వర్ రవి కిరణ్ పరిశీలించారు. ఇప్పటి వరకు వచ్చిన నామినేషన్ వివరాలు, , టి పోల్ ఎంట్రీ ప్రక్రియ ను పరిశీలించి ఎన్నికల విధులకు సంబందించిన శిక్షణ కార్యక్రమాలు పూర్తి అయ్యాయా అని అధికారులను అబ్జర్వర్ అడిగి తెలుసు కున్నారుఇంతకు ముందు ఎలక్షన్ డ్యూటీ లు ఏమైనా చేశారా అని అడిగి తెలుసుకొని, నామినేషన్ ప్రక్రియ సాఫిగా పూర్తి అయ్యేలా చూడాలన్నారు. రెండవ దశ కి సంబందించి నామినేషన్ కి చివరి తేదీ నేడు కాబట్టి



గ్రామపంచాయతీ ల్లో నామినేషన్ మీద అవగాహన కల్పిస్తూ టామ్ టామ్ వేయించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అధికారులకు తెలిపారు. కార్యక్రమం లో మండలాల తహసీల్దార్ లు, ఎంపీడీఓ లు పాల్గొన్నారు.





## ధర్మసాగర్ లో నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్



ధర్మసాగర్ రూరల్, డిసెంబర్ 01 ,మేజర్ న్యూస్ సూర్య: ధర్మసాగర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సోమవారం హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను కలెక్టర్ పరిశీలించారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో ధర్మసాగర్, రాపాకపల్లి గ్రామాలకు సంబంధించి సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లను స్వీకరిస్తున్న కౌంటర్లను కలెక్టర్ పరిశీలించి ఇప్పటివరకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని, ఆదివారం రోజున సర్పంచ్, వార్డు స్థానాలకు ఎన్ని నామినేషన్లు వచ్చాయని రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్, రిజర్వేషన్ల జాబితాను గ్రామపంచాయతీ కార్యాలయం లో పెట్టారా అని ఎంపీడీవో అనిల్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అతికించిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ రోల్ ను కలెక్టర్ పరిశీలించారు. రిటర్నింగ్ అధికారులు, ఎంపీడీవో అనిల్ కుమార్ లతో కలెక్టర్ మాట్లాడుతూ సర్పంచ్, వార్డు స్థానాలకు వచ్చిన నామినేషన్లకు విడివిడిగా ఫైళ్ళను పెట్టాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద పెట్టిన ఎలక్షన్ నోటీసు, ఎలక్టోరల్ జాబితాను పెట్టారా లేదా అని ఎంపీడీవో పర్యవేక్షించాలన్నారు. హెల్ప్ డెస్కుల ద్వారా నామినేషన్ వేసే అభ్యర్థులకు కావాల్సిన సమాచారాన్ని తెలియజేయాలని సూచించారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ సదానందం, ఎంపీవో సయ్యద్ అఫ్జల్ , రిటర్నింగ్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ సర్పంచ్ బరిలోముద్ద సునీత వీరారెడ్డి నామినేషన్ దాఖలు



తొర్రూరు డిసెంబరు 1 మేజర్ న్యూస్ (సూర్య): మండలం అమ్మాపురం బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా ముద్దం సునీత వీరారెడ్డి సోమవారం నామినేషన్ దాఖలు చేశారు. సోమవారం ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తనను గెలిపిస్తే గ్రామంలో అన్ని వర్గాల ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తానని తెలిపారు. గ్రామంలో నిరుపేద కుటుంబాలకు ఎల్లవేళలా తన వంతు సహాయ సహకారాలు అందజేస్తానని పేర్కొన్నారు. ప్రజలు నన్ను సర్పంచ్ గా ఆశీర్వదించి మీ అమూల్యమైన ఓటు వేసి గెలిపించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు తమ్మెర వీరభద్రరావు, కడెం యాకయ్య, మాజీ ఎంపీటీసీలు డోనుక ఉప్పలయ్య, కొత్తూరు బ్రహ్మయ్య, మార్క శ్రీనివాస్, సీనియర్ నాయకులు కడారి నరసింహారెడ్డి, కొత్తూరు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వనదేవతల చెంతకు పాలరాయి

### శరవేగంగా కొనసాగుతున్న గద్దెల పునర్నిర్మాణం

ములుగు, డిసెంబర్ 1 (మేజర్ న్యూస్,సూర్య): మేడారం జాతరకు కొన్ని నెలల ముందు నుంచే ప్రారంభమైన మాస్టర్ ప్లాన్ పనులు వేగవంతంగా కొనసాగుతున్నాయి. వనదేవతలు సమ్మక్క-సారలమ్మల గద్దెల పునర్నిర్మా ణంలో భాగంగా భారీ గ్రానైట్ పాలరాయి రాళ్లను పెద్ద ఎత్తున తరలి స్తున్నారు. ఇటీవల రాష్ట్రమంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, సీతక్కలు ప్రాంగణాన్ని సందర్శించి పనుల్లో మరింత వేగం పెంచాల ని అధికారులను ఆదేశించారు. వారి సూచనలతో గద్దెల ప్రాంగణంలో సమ్మక్క, సారలమ్మ, గోవిందరాజులు, పగడిద్దరాజు గద్దెల చుట్టూ గ్రానైట్ అమరిక వేగంగా కొనసాగుతోంది. ప్రహరీ, ఆర్చ్ నిర్మాణాలకు అవసరమైన పాలరాయి సిద్ధంగా ఉండగా, సోమవారం భారీ పరిమాణంలో ఉన్న ఈ రాళ్లను 18 టైర్ల భారీ లారీ ద్వారా ములుగు మీదుగా మేడారంకు తరలించారు. మేడారం జాతరకై అంటూ ప్రత్యేకంగా ఫ్లెక్సీ కట్టుకుని జాతీయ రహదారిపై ప్రయాణిస్తున్న ఈ గ్రానైట్ లారీ కెమెరాకు చిక్కింది. వనదేవతల చెంతకు చేరబోయే ఈ పుణ్యరాళ్లను రహదారి వెంబడి స్థానికులు ప్రత్యేకంగా తిలకించారు.

## బరిలో అతడుంటే... నేనుంటా!

### పోటీకి సై అంటున్న ఆ ఇద్దరు...!

### ఏక గ్రీవం పై జరిగిన చర్చలు విఫలం

### అందరి చూపు ఆ ఇద్దరిపైనే



గీసుగొండ డిసెంబర్ 01మేజర్ న్యూస్ (సూర్య): మండలంలో పంచా యితీ ఎన్నికల నామినేషన్ జోరుగా కొనసాగుతుంది. గీసుగొండ మండల కేంద్రంలో సర్పంచ్ పదవి ఏకగ్రీవం చేస్తారనే సమాచారం గత రెండు రోజులుగా గుస గుసలు వినిపించాయి.తాజాగా ఏకగ్రీవంపై ఇరు పక్షాలకు ఏకాభిప్రాయం కుదరకపోవడంతో బరిలో నిలిచేందుకు జిల్లా స్థాయి నాయకులు సర్పంచ్ పదవికి పోటీచేయడానికి సిద్ధపడుతున్నట్లు గ్రామంలో వార్తలు వినిపిస్తున్నాయి.మండల కేంద్రానికి చెందిన ఆ ఇద్దరు బలమైన నాయకులు ఒకరు కొండా వర్గం..మరొకరు ఎమ్మెల్యే రేవూరి వర్గం..బరిలో అతడు ఉంటే నేను ఉంటా అంటూ వారి సహచరుల వద్ద చర్చిస్తున్నట్లు తెలుస్తుంది.జిల్లా స్థాయి నాయకులు సర్పంచ్ పదవికి పోటీ పడటం పట్ల అందరిలో ఆసక్తి నెలకొంది.సర్పంచ్ బరిలో ఉంటారా..లేక రెండు వర్గాల నుండి వారికి సంబంధించిన వారిని బరిలో నిలుపుతారో నేడు తేలనుంది.ఎవరు బరిలో ఉన్నా కొండా వర్సెస్ రేవూరి మధ్య పోటీ నెలకొంది.

## ఏసిబి అధికారి ముసుగులో వసూళ్లకు పాల్పడుతున్న

# ముఠాలోని ఐదుగురి సభ్యుల అరెస్టు

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్



హనుమకొండ సూర్య ప్రతినిధి, డిసెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: ఏసిబి డీఎస్పీ అధికారి ముసుగులో ప్రభుత్వ అధికారులను బెదిరిస్తూ బలవంతపు వసూళ్లకు పాల్పడుతున్న ఘరానా నిందితుడితో పాటు అతనికి సహకరించిన మరో నలుగురిని వరంగల్ పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేయగా, మరో ముగ్గురు నిందితులు పరారీలో ఉన్నారు. ముఠా సభ్యుల నుండి పోలీసులు ఐదు సెల్ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ అలియాస్ మంగళ శ్రీను అలియాస్ వాసు, వేలమద్ది గ్రామం, నల్లమాడ మండలం, సత్యసాయి పుట్టపర్తి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం,నవీన్ జె ఆర్, హారోహళ్లీ తాలుకా, రాంనగర్ జిల్లా, కర్ణాటక రాష్ట్రం, మంగళ రవీందర్, యశ్వంతపూర్, బెంగుళూర్, కర్ణాటక, మురళి బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రం, ఎన్. ప్రసన్న బెంగుళూరు, కర్ణాటక రాష్ట్రానికి చెందిన వారిగా గుర్తించగా ప్రస్తుతం సూర్యప్రకాశ్, తాటిమర్రి వేణు, కొత్తకోట రమణ పరారీలో ఉన్నారు.అరెస్టుకు సంబందించిన వివరాలను వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ ప్రభుత్వ శాఖలలో ఉన్నత పదవులో పనిచేస్తున్న ప్రభుత్వ అధికారులతో పాటు పదవీ విరమణ కు దగ్గరలో ఉన్న ప్రభుత్వ ఉద్యోగులను లక్ష్యంగా చేసుకోని వారికి ఏసిబి డిఎస్పీ నంటూ ఫోన్ చేసి మీ మీద అవినీతి ఆరోపణలు వచ్చాయని కేసు నమోదు చేయడం జరిగిందని, కేసు నుండి బయట పడాలంటే డబ్బులు ఇవాల్సి ఉంటుందని బెదిరింపులకు పాల్పడి సులభంగా డబ్బులు సంపాదించాలనుకున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నిందితుడు వరంగల్ జిల్లా రోడ్డు రవాణా శాఖలో మోటార్ వెహికిల్ ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వహిస్తున్న తుమ్మల జైపాల్ రెడ్డికి ఫోన్ చేసి ఎసిబి డీఎస్పీ నంటూ బెదిరించి సుమారు 9 లక్షల 96 వేల రూపాయలను వివిధ మార్గాల్లో దోచేయడంతో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదుతో మిల్స్ కాలనీ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించినట్లు తెలిపారు. పోలీసులకు అందుబాటులో ఉన్న టెక్నాలజీని వినియోగించుకోని ప్రధాన నిందితుడు రాచంపల్లి శ్రీనివాస్ ను అతనికి సహకరించిన మరో నలుగురు నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకోని విచారణ చేపట్టినట్లు పేర్కొన్నారు. ప్రధాన నిందితుడు శ్రీనివాసును పోలీసులు విచారించగా, నిందితుడు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశ్యంతో 2002 సంవత్సరంలో మొదట ద్విచక్ర వాహనం చోరీతో దొంగతనాలకు శ్రీకారం చుట్టాడని తెలిపారు. మరో కొద్ది రోజులు నిందితుడు నకిలీ పోలీస్ అధికారిగా అవతారమెత్తి రాయలసీమ ప్రాంతములో జరిగిన పలు దొంగతనాల్లో అరెస్టు అయిన నిందితుల కుటుంబ సభ్యులను టార్గెట్ గా చేసుకొని వారి వద్ద దొంగ సొత్తు దాచి ఉంచారని బెదిరించి వారి నుండి బంగారం, డబ్బు దోపిడికి పాల్పడటంతో సుమారు 50 కేసుల్లో నిందితుడుని పోలీసులు అరెస్టు చేసి జైలు కు తరలించారని తెలిపారు. జైలులో నిందితుడు తన వ్యవహార శైలిని మార్చుకోకుండ జైలు నుండి విడుదలైన అనంతరం కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు మరియు రాయలసీమ ప్రాంతాల్లో 41కి పైగా చైన్ స్నాచింగ్ లకు పాల్పడటం తో పోలీసులు మరోమారు నిందితుడి అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు తెలిపారు.నిందితుడు జైలు నుండి విడుదలైన అనంతరం మళ్లీ సులభంగా డబ్బును సంపాదించాలనే లక్ష్యంగా నకిలీ ఎసిబి డీఎస్పీగా అవతారం ఎత్తి ప్రభుత్వ ఉద్యోగులను ఫోన్ ద్వారా బెదిరింపులకు పాల్పడుతూ ఇప్పటివరకు ఇతనిపై మొత్తం 19 కేసులు నమోదు కాగా సుమారు రూ 50 లక్షలు పైగా దోపిడీకి పాల్పడగా , ఇందులో తెలంగాణ రాష్ట్రంలో 09 నేరాలు, ఆంధ్ర రాష్ట్రంలో 10 నేరాలకు పాల్పడినట్లు తెలిపారు. ఇందులో 8 కేసుల్లో అరెస్ట్ కాగా, మిగిలిన 11 కేసుల్లో వరంగల్ కమిషనరేట్ పరిధిలో మిల్స్ కాలనీతో పాటు 2021 సంవత్సరంలో స్టేషన్ ఘన్పూర్ అలాగే కరీంనగర్, హైదరాబాద్, రాచకొండ, రామగుండం, వికారాబాద్, జగిత్యాల, వనపర్తి లతో పాటు ఆంధ్రలోని కర్నూల్ జిల్లాలో జరిగిన 02 నేరాలలో అరెస్ట్ కాకుండా తప్పించుకు తిరుగుతున్నాడని అన్నారు. బెదిరింపులకు పాల్పడుతూ దోచేసిన డబ్బును నిందితుడు ప్రస్తుతం పోలీసులు అరెస్టు చేసి విచారణలో ఉన్న మిగితా నిందితులతో పాటు, ప్రస్తుతం పరారీలో వున్న నిందితులతో కలసి ఆన్లైన్ బెట్టింగ్ , గోవాలో కాసినో లలో జూదం ఆడటంతో పాటు గోవా, బెంగుళూరు ప్రాంతాల్లో వ్యభిచార గృహాల్లో ఖర్చు చేసేవాడని పోలీసుల విచారణలో నిందితుడు అంగీకరించాడు. ఘరానా మోసగాడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి డి.కవిత, వరంగల్ ఎసిపి ఎన్. శుభం ప్రకాష్ ఐపిఎస్, టాస్కోర్స్ ఎసిపి ఏ. మధుసూదన్, టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్లు ఎల్. పవన్ కుమార్, కె. శ్రీధర్, ఎల్. మంగిలాల్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్ బి. రమేష్ , ఎస్.ఐ లు ఎస్. మహేష్, ఎం. సురేష్ లను మరియు టాస్క్ ఫోర్స్, మిల్స్ కాలనీ పి.ఎస్. సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేశారు.




# వడ్డేపల్లి ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

### 1.65 కోట్ల అభివృద్ధి పనులకు

### ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే నాయిని



హనుమకొండ టౌన్, డిసెంబర్ 01 , మేజర్ న్యూస్ సూర్య: ప్రతి కాలనీలో అభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని వడ్డేపల్లి ప్రాంతాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. సోమవారం 60 వ డివిజన్ వడ్డేపల్లిలోని ముదిరాజ్ కాలనీ, ముస్లిం కాలనీలో మరియు ఎస్బిహెచ్ బ్యాంక్ కాలనీలో సుమారు 1.65 కోట్లతో సీసీ రోడ్ల నిర్మాణాలు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన, పూర్తి అయిన సీసీ రోడ్లను ప్రారంభించారు.ఆయా కాలనీలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే నాయిని స్థానిక ప్రజలను,కాలనీ పెద్దలను మమేకం చేస్తూ పర్యటన చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగిన వెంటనే వరంగల్ పశ్చిమ నియోజకవర్గానికి నిధులు విడుదల చేస్తున్నారని అన్నారు. ఎక్కడ కూడా అభివృద్ధి పనుల్లో ఆలస్యం లేకుండా ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నామని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి ముఖ్యమైన ఎజెండా గా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. కొన్ని ప్రాంతాల్లో ప్రజల సహాయ సహకారాలు అవసరమని కొద్దిపాటి ఓర్పుకు అందరికీ అభివృద్ధి ఫలాలు అందుతాయని గుర్తు చేశారు. ఇప్పటికే 70-80 శాతం మేర పనులు పూర్తయ్యాయని రానున్న రోజులలో మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. పదేళ్ల అధికారంలో ఉండి వడ్డేపల్లిలో కనీస అభివృద్ధి పనులు చేయకపోవడం వారి అసమర్థతకు నిదర్శనం అని ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన అనతికాలంలోనే మాజీ ప్రతినిధులు కాలనీలను సైతం అభివృద్ధి చేస్తామని వెల్లడించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ దాస్యం అభినవ్ భాస్కర్, మాజీ కార్పొరేటర్ నాగరాజు, డివిజన్ అధ్యక్షులు పున్నం, నాయకులు సమ్మయ్య, సుధాకర్, రవీందర్, మేరీ, విజయ్, నవీన్ మరియు అధికారులు, కాలని పెద్దలు పాల్గొన్నారు.



# దశాబ్దాల కళ నెరవేరే దిశగా...



గోవిందరావుపేట, డిసెంబర్ 1 (మేజర్ న్యూస్ సూర్య) : ములుగు జిల్లాలో మేజర్ గ్రామపంచాయతీలలో ఒకటైన చల్వాయి గ్రామపంచాయతీ ఏకగ్రీవం దిశగా అడుగులు పడుతుంది. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉండటం.. డిసిసి అధ్యక్షులుగా పైడాకుల అశోక్ స్వగ్రామం చల్వాయి కావడంతో అన్ని పార్టీల దృష్టి చల్వాయి గ్రామం పైనే ఉంది. చల్వాయి మేజర్ గ్రామపంచాయతీ కావడం అన్ని పార్టీలకు బలం ఉన్నప్పటికీ డిసిసి అధ్యక్షుని హోదాలో పైడాకుల అశోక్ గత నాలుగు రోజులుగా స్వగ్రామంపై దృష్టి పెట్టి అన్ని పార్టీలను సమన్వయపరిచి అభ్యర్థులను ఏకతాటికి పై తీసుకురావడంలో విజయవంతం కావడం గ్రామస్తులందరి మన్ననలు పొందడం జిల్లావ్యాప్తంగా అందరి దృష్టిని ఆకర్షించింది. ఏది ఏమైనా నాయకుడిగా రాష్ట్రవ్యాప్తంగా పేరు ఉన్నప్పటికీ గ్రామ ప్రజల కోసం.. గ్రామ అభివృద్ధి కోసం అన్ని పార్టీలను సమన్వయపరిచి విజయం సాధించడంలో పైడాకుల అశోక్ తో పాటు గ్రామంలోని కాంగ్రెస్ పార్టీ నేతలు, ప్రతిపక్ష పార్టీల నేతల సైతం ఒక తాటిపైకి రావడం ఏకగ్రీవం చేయడం అభినందనీయం.. హర్షించదగ్గ విషయం. జిల్లాలో అన్ని గ్రామాలకు ప్రస్తుతం చల్వాయి గ్రామం ఆదర్శంగా నిలబడటమే కాకుండా చరిత్రలో ఈ ఘట్టం నిలిచిపోయే అవకాశం ఉంది.





# ములుగు జిల్లాలో రెచ్చిపోతున్న మట్టి మాఫియా



మొదటి పేజీ తరువాయి..

రెండు కాదు గుట్టలకు గుట్టలే మాయమవుతున్నాయి. రానున్న రోజుల్లో పర్యావరణ అసమతులత్యకు మట్టి తరంపు కారణం కానున్నదని నిపుణులు చెబుతున్నారు. ఈ తతంగమంతా అధికారుల కనుసన్నల్లోనే జరుగుతోందనే విమర్శలు ఉన్నాయి. మైనింగ్, రెవెన్యూ శాఖల అధికారులు మట్టి దందాపై పట్టించున్న పాపాన పోలేదు.

**- బండారుపల్లి, మదనపల్లి, దేవగిరిపట్నం గుట్టలు మాయం..**


ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి శివారులో రామప్ప సరస్సుకు కవచంగా ఉన్న బోడ గట్టలను బోడి చేసేశారు. మాఫియా అక్రమార్కులు ప్రతీ రోజు రాత్రిళ్లు టిప్పర్లు, ట్రాక్టర్ల ద్వారా మొరం తరలిస్తూ కాసులు కూడగట్టుకుంటున్నారు. ఏకంగా జేసీబీలను తెప్పించి ప్రభుత్వ భూమిలోని మట్టిని అమ్ముకొని సొమ్ము చేసుకుంటున్నారు. పలుమార్లు రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించు కోవడంలేదని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. బండారుపల్లి శివారులోని గుట్టను ఏండ్ల తరబడి తొలిచి తొలిచి బోడగుట్టగా చేసేశారు. అదేవిధంగా ములుగు మండలం మదనపల్లి వద్ద లోకం చెరువుకు కరకట్టగా ఉన్న గుట్టను సైతం దోచేస్తున్నారు. జేసీబీ ఓనర్లు, ఇటుక బట్టీల వ్యాపారులు సిండికేట్ గా మారి నీకింత నాకింత అంటూ అందిన కాడికి పంచుకుంటున్నారు. ఎవరైనా అక్రమ మట్టి తరలింపు పై అధికారులకు ఫిర్యాదు చేసినా తమకేమీ కాదనే ధీమాతో ఉన్నారంటే వసూళ్ల పర్వం ఏమేరకు జరుగుతుందో అర్థమవుతోంది. ఈ మధ్య దేవగిరిపట్నం గుట్టపై కూడా అక్రమార్కుల కన్ను పడింది. అదే తడవుగా తోడేస్తున్నారు. మండలంలో ఎక్కడికి కావాలన్న ఓ రేటు మాట్లాడుకొని ట్రాన్స్ పోర్టు చేస్తున్నారు. బతుకుదెరువు కోసం వచ్చి ఏకంగా మాఫియా పుణ్యమా అని ములుగును శాశించే స్థాయికి ఎదిగారనే ప్రచారం జరుగుతోంది.

**మట్టిమాఫియా వెనక ఉన్న ఆ నేత ఎవరు..?**

ములుగు మండలంలో మట్టి మాఫియా వెనుక ఉన్న ఆ రాజకీయ నాయకుడు ఎవరనేది ప్రశ్నార్థకంగా మారుతోంది. సదరు నాయకుడు అధికార పార్టీకి చెందినవాడనే ప్రచారం జరుగుతోంది. సదరు నేతకు సంబంధించిన వాహనం కూడా మట్టి మాఫియా వారి ఆధీనంలో ఉందని, అందుకే సదరు నాయకుడు చెప్పిందే వేదంగా వారికి వెన్నుదన్నుగా నిలుస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికే జిల్లాలోని ఏజెన్సీ ప్రాంతంలో గోదావరి ఇసుక అక్రమ తరలింపు, ఓవర్ లోడింగ్, మేడారం జంపన్నవాగు నుంచి అనధికార ఇసుక తరలింపులో సదరు నేతదే హవా అనే ప్రచారంలో ఉంది. ఈ నేపథ్యంలో మట్టి మాఫియాకు కూడా సపోర్టుగా నిలుస్తున్న సదరు నాయకుడు ములుగు నియోజకవర్గ కీలక నేత పేరు చెప్పి పావులు కదుపుతున్నట్లు ఆరపణలున్నాయి. పైగా ఎవరైనా అడిగితే బెదింపులకు కూడా వెనుకాడకుండా దందా జరిపిస్తున్నారని పలువురు వాపోతున్నారు. ఈ నేతను కట్టడి చేయకుంటే రానున్న రోజుల్లో అధికార పార్టీకి చెడ్డ పేరు వచ్చే ప్రమాదముందని కొందరు నాయకుల అంతర్మథన పడుతున్నారు.

**- రాత్రి 10దాటితే ట్రిప్పులు స్టార్ట్..**

ములుగు మున్సిపాలిటీ పరిధిలోని బండారుపల్లి శివారు బోడగుట్టతో పాటు దేవాదుల జీరో పాయింట్ నుంచి కూడా మట్టిని అక్రమంగా తరలిస్తున్నట్లు తెలుస్తోంది. మదనపల్లి శివారులోని లోకం చెరువు, దేవగిరిపట్నం గుట్ట.. ఇలా ఎక్కడ వినియోగదారుడికి అసరం ఉంటే అక్కడ జేసీబీలు ప్రత్యక్షమవుతున్నాయి. రాత్రి 10దాటితే వాహనాల మోత మోగుతోంది. ఎవరైనా ప్రశ్నిస్తే వారిని బెదిరించడమే పరమావధిగా దందా సాగుతోంది. ఇటీవల ఓ అధికార పార్టీ చోటా నాయకుడు ఈ విషయంపై ప్రశ్నించడంతో సదరు నాయకుడిపై జిల్లాలోని కీలక నేత వద్ద లేనిపోనివి చెప్పి మందలింపజేసినట్లు సమాచారం. ఈ దందాపై ప్రశ్నించిన స్థానికులు, మీడియా, కొన్ని శాఖల సిబ్బందిని భయబ్రాంతులకు గురిచేశారంటే వీరి ధీమా ఎవరనేది ప్రశ్నార్ధకంగా మారింది. జిల్లాలోని కీలక బాధ్యతలో కొనసాగుతూ ఇలాంటి అక్రమాలకు అడ్డగా మారుతున్న సదరు నాయకుడిపై పార్టీ పరంగా చర్యలు తీసుకోవాలనే డిమాండ్ సైతం వినిపిస్తోంది. జిల్లాలోని మైనింగ్, రెవెన్యూ శాఖల అధికారలు ఇప్పటివరకు ఒక్కసారి కూడా తనిఖీలు నిర్వహించలేదంటే పరిస్థితిని అర్థం చేసుకోవాలి. పర్యావరణం దెబ్బతింటోదని, మట్టితవ్వకాలతో భూ అంతర్భాగంలో మార్పులు వచ్చి భవిష్యత్తులో పలు విపత్తులకు కారణం కానుందని పలువురు పర్యావరణ నిపుణులు చెబుతున్నారు. మైనింగ్, ఆర్టీవో, రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి మట్టి దందాను కట్టడి చేయాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు.





## అద్దె గదుల బకాయిలు నిర్ణీత గడువు లోపు చెల్లించాలి

**పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి**



పరకాల ,డిసెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: అద్దె గదుల బకాయిలు నిర్ణీత గడువులోపు చెల్లించాలని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. సోమవారం పరకాల పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు మున్సిపల్ శాఖ అధికారులతో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. మున్సిపాలిటీకి సంబంధించిన అద్దె గదుల బకాయి దారులు నిర్ణీత గడువులోపు చెల్లించాలని అన్నారు. అలాగే చెల్లించవలసిన బకాయి 4 విడతల్లో చెల్లింపు చేయుటకు అవకాశం కల్పించామని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ అంజయ్య, టిపిఓ సుష్మ తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ లో నైపుణ్యాభివృద్ధి పథకాల అమలు, లోపాలపై పార్లమెంట్ లో ప్రశ్నించిన ఎంపీ డాక్టర్ కడియం కావ్య



హనుమకొండ టౌన్, డిసెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య సోమవారం లోక్సభలో వరంగల్ లో నైపుణ్యాభివృద్ధి పథకాల అమలుపై ప్రశ్నించారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద వరంగల్ జిల్లాలో జరుగుతున్న పనులపై ఎంపీ ప్రశ్నించారు. ప్రధానంగా శిక్షణా కేంద్రాల పని తీరు, మహిళలు, ఎస్సీ వర్గాలకు రిజర్వేషన్లు, పరిశ్రమల అనుసంధానం, ఉద్యోగావకాశాల ఫలితాలపై సమగ్ర వివరాలను ఎంపీ కోరారు. ఈ మేరకు వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ పిఎంకెవివై ప్రారంభం నుంచి వరంగల్లో ఎనిమిది శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేశారన్నారు. కానీ ప్రస్తుతం అమలులో ఉన్న ఒక్క కేంద్రం కూడా పనిచేయకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. యువతకు తక్షణ శిక్షణ కోర్సులు లేకపోవడం వల్ల ఉద్యోగ అవకాశాలు దెబ్బతింటున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలు, ఎస్సీ వర్గాల కోసం ప్రత్యేక రిజర్వేషన్లు లేకపోవడం దురదృష్టకరం అని ఎంపీ విమర్శించారు. గతంలో 4,592 మంది ఎస్సీ అభ్యర్థులు శిక్షణ పొందగా 76 శాతం సర్టిఫికేషన్, 12,461 మంది మహిళలు శిక్షణ పొందగా 80 శాతం సర్టిఫికేషన్ ఉన్నప్పటికీ, ప్రస్తుత దశలో ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వకపోవడం అన్యాయం అని అన్నారు. బలహీన వర్గాల అభివృద్ధి దిశగా చర్యలు చేపట్టాలని ఎంపీ డాక్టర్ కావ్య డిమాండ్ చేశారు. పరిశ్రమలతో ఒప్పందాల ద్వారా అప్రెంటిస్షిప్, ఆన్-ది-జాబ్ ట్రైనింగ్ వంటి అవకాశాలు ఉన్నప్పటికీ, 2015-2022 మధ్య శిక్షణ పొందిన 15,398 మంది అభ్యర్థుల్లో కేవలం 6,322 మందికి మాత్రమే ఉద్యోగాలు లభించడంతో ప్లేస్మెంట్ రేటు 41 శాతం కు పరిమితమైందని ఎంపీ విమర్శించారు. ప్లేస్మెంట్ తర్వాత వేతనవృద్ధి, స్థిరమైన ఉపాధిపై సమర్థవంతమైన ట్రాకింగ్ ఉండాలని సూచించారు. ఈ మేరకు ఎంపీ డా. కడియం కావ్య అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి జయంత్ చౌధరీ సమాధానం ఇచ్చారు. రిజర్వేషన్లేమీ లేవని, కానీ కెరీర్ ఆధారిత పై దృష్టి పెట్టామని తెలిపారు. డాక్టర్ కడియం కావ్య, వరంగల్ సామర్థ్యానికి తగినట్లుగా యువతను దృష్టిలో పెట్టుకుని చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో యువతకు నైపుణ్యాలే భవిష్యత్తు అంటూ సమస్య పరిష్కారం కొరకు తాను పోరాడుతానని స్పష్టం చేశారు.

# ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**

**ధర్మసాగర్ లోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్**



ధర్మసాగర్ రూరల్, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య: ధాన్యం కొనుగోళ్లు మరింత వేగవంతం చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ నిర్వాహకులను ఆదేశించారు. సోమవారం హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ధాన్యం కొనుగోలు కేంద్రం ద్వారా ఇప్పటి వరకు ఎంత ధాన్యాన్ని కొనుగోలు చేశారని, ఎన్ని ట్రక్కులు మిల్లులకు వెళ్లాయని,





ఓపిఎంఎస్ ద్వారా ఎంతమంది రైతుల వివరాలను ఎంట్రీ చేశారని, గత సీజన్లో ఎంత ధాన్యం కొనుగోలు చేశారని, ప్రస్తుత సీజన్లో ఇప్పటివరకు ఎంత కొనుగోలు చేశారని, ధాన్యానికి సంబంధించిన ఇతర వివరాలను జిల్లా కలెక్టర్ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు, సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ట్రక్ సీట్లను కలెక్టర్ పరిశీలించారు. అక్కడ ఉన్న రైతులతో కలెక్టర్ మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యాన్ని త్వరగా కొనుగోలు చేయాలని అన్నారు. ఓపిఎంఎస్ లో ధాన్యము విక్రయించిన రైతుల వివరాలను నమోదు చేసి వారి ఖాతాలో డబ్బులు పడే విధంగా చేయాలన్నారు. కలెక్టర్ వెంట జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ గుత్తికొండ సదానందం, ఎంపీడీవో అనిల్ కుమార్, డిపిఎం రాజేంద్రప్రసాద్, ఏపీఎం దేవానంద్, సీసీ శ్రీనివాస్, దాన్యం కొనుగోలు కేంద్రం నిర్వాహకులు , రైతులు పాల్గొన్నారు.



# రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి

**అధికారులు సమన్వయంతో పని చేయాలి**

**నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదు: జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



భూపాలపల్లి సూర్య ప్రతినిధి డిసెంబర్,01 మేజర్ న్యూస్: ధాన్యం కొనుగోళ్లలో రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడా లని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు.సోమవారం ఐడిఓసీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సివిల్ సప్లై, ట్రాన్స్ పోర్ట్, గ్రామీణాభివృద్ధి, వ్యవసా య, కోపరేటివ్, మార్కెటింగ్ శాఖల అధికారులతో ధాన్యం కొనుగోళ్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. త్వరిత గతిన ధాన్యం కొనుగోళ్ల చేపట్టాలని అన్నారు. కొన్ని కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అందుబాటులో ఉండడం లేదని, ట్యాబ్ ఎంట్రీ చేసి నివేదికలు అందించే విషయం ఆలస్యం అవుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొనుగోలు కేంద్రాల్లో అందుబాటులో లేని నిర్వాహకులను సస్పెండ్ చేస్తామని, అలాగే సంబంధిత అధికారులకు చర్యలు తప్పవని హెచ్చరించారు. కొనుగోలు కేంద్రాల వద్ద సెంటర్ ఇంచార్జీలు కచ్చితంగా అందుబాటులో ఉండాలని, ప్రతి రోజు రిజిస్టర్లు లో నమోదు చేయాలని ఆదేశించారు. ధాన్యాన్ని ప్రతి రోజు తేమ శాతం పరీక్షించి రిజిస్టర్ లో నమోదు చేయాలని సూచించారు. ఏ రోజు కారోజు కొనుగోలు చేసిన ధాన్యం ట్యాబ్ ఎంట్రీ చేయాలని తెలిపారు.రైతులకు ఇబ్బందులు కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రైతులు ఐరిస్ ద్వారా ట్యాబ్ ఎంట్రీ చేయించుకోవాలని సూచించారు.ధాన్యం కొనుగోలు పై అన్ని శాఖల నుండి ప్రతి రోజు నివేదిక అందించాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాల వద్ద బోర్డు ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు.24 గంటలలో ట్యాబ్ ఎంట్రీ చేయాలని సెంటర్ల వారిగా, మండలాల వారిగా నివేదిక అందించాలని తెలిపారు.మండలాలలో మండల ప్రత్యేక అధికారులు తహసిల్దార్లు ప్రతి రోజు పర్యవేక్షణకు పంపిసానని ఆలసత్వం వహిస్తే కేంద్రాల ఇంచార్జీలను సస్పెండ్ చేస్తానని, అలాగే సంబంధిత శాఖల అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సమన్వయం ఉండాలని స్పష్టంచేశారు.ఈ సమావేశం లో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, పౌరసరఫరాల అధికారి కిరణ్ కుమార్, పౌర సరఫరాల సంస్థ డిఎం రాములు, ఆర్టిఓ సంధాని, మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి, సహకార అధికారి వాలియా నాయక్, డిఆర్డిఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నామినేషన్ల స్వీకరణలో పొరపాట్లు ఉండొద్దు

**వరంగల్ జిల్లా కలెక్టర్ - డాక్టర్ సత్య శారద**

**జిల్లాలోని పలు క్లస్టర్ లను ఆకస్మికంగా సందర్శించిన కలెక్టర్**

**కొనయమాకుల లో రిటర్నింగ్ అధికారులపై ఆగ్రహం**

గీసుగొండ డిసెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య): నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని, తప్పిదాలకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్,జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ సత్య శారద అధికారులకు సూచించారు.గ్రామ పంచాయతీ రెండవ విడత ఎన్నికలకు సంబంధించి నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని దుగ్గొండి మండలంలోని శివాజీనగర్ లతో పాటు నల్లబెల్లి మండల కేంద్రంలో,రేలకుంట,గీసుగొండ మండలంలోని కోనాయిమాకుల, మచ్చాపూర్ లలో గ్రామ పంచాయతీలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు.నామినేషన్ల స్వీకరణ తీరును పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని, మొదటి అంకమైన నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాలని అన్నారు. నామినేషన్ కేంద్రాలలో అందుబాటులో ఉన్న



సదుపాయాలు పరిశీలించారు. రెండవ విడత నామినేషన్ల ప్రక్రియ చివరి రోజున ఎక్కువ మంది నామినేషన్లు దాఖలు చేసే అవకాశం ఉన్నందున, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులను ఆదేశించారు. చివరి సమయంలో ఏదైనా పొరపాటు జరిగితే నామినేషన్ తిరస్కరణకు గురవు తుందని,అందుకని అభ్యర్థులు ముందు జాగ్రత్త వహించాలన్నారు.ప్రతి నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని,అభ్యర్థులకు ఏమైనా సందేహాలు ఉంటే హెల్ప్ డెస్క్ ను సంప్రదించాలని సూచించారు.ఉదయం 10.30 నుండి సాయంత్రం 5.00 గంటల వరకు నామి నేషన్ల స్వీకరణ ఉంటుందని తెలిపారు. కలెక్టర్ వెంట జెడ్పి సీఈఓ రామిరెడ్డి,ఆర్డీఓ ఉమారాణి, గీసుగొండ తహసిల్దార్ రియాజోద్దీన్, ఎంపీడీవో కృష్ణవేణి,స్థానిక అధికారులు తదితరులు ఉన్నారు.



# యువతిపై దాడి

హనుమకొండ టౌన్, డిసెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య) యువతి పై యాసిడ్ దాడి కలకలం రేపింది. కడిపికొండ గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట సోమవారం ద్విచక్ర వాహనం పై వెళ్తున్న యువతిపై ముగ్గురు గుర్తు తెలియని వ్యక్తులు కెమికల్ తో దాడికి పాల్పడ్డారు. స్థానికులు తెలిపిన సమాచారం ప్రకారం ద్విచక్ర వాహనంపై వచ్చిన ముగ్గురు వ్యక్తులు సునంద (21) అనే జాఫర్ ఘడ్ మండలం వెంకటాపురం కి చెందిన యువతి పై కెమికల్ తో దాడి చేయడంతో యువతికి స్వల్ప గాయాలు అయ్యాయి. వెంటనే స్థానికులు,బంధువులు ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు. బీఎస్సీ నర్సింగ్ చదువుతున్న యువతి హాల్ టికెట్ నిమిత్తం కాలేజీకి వెళ్లి హాల్ టికెట్ తీసుకుని ద్విచక్ర వాహనం పై వస్తున్న సమయంలో ఘటన జరిగినట్లు సమాచారం. సంఘటన స్థలానికి చేరుకున్న కాజీపేట పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# తప్పుడు 'గాండ్ల' కుల ధృవీకరణ పత్రాలు వెంటనే రద్దు చేయాలి

కాళేశ్వరం డిసెంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య:మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గ్రామంలో రెడ్డి కులస్తులకు ఉన్న గాండ్ల కుల ధ్రువీకరణ సర్టిఫికెట్లను రద్దు చేయాలని జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, సముద్రాల తిరుపతి,జిల్లా గాండ్ల సంఘం నాయకులు వెన్నంపల్లి మహేష్, కాళేశ్వరం గ్రామం అధ్యక్షులు అడపా సమ్మయ్య, నాగుల సంతోష్ అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వుడు స్థానాల్లో అసలైన బీసీలకే టికెట్లు ఇచ్చి రాజకీయ పార్టీలు తమ చిత్తశుద్ధి చాటుకోవాలని పిలుపు నిచ్చారు.కాటారం సబ్ డివిజన్ లో రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రెడ్డి గాండ్ల కులస్తులు గాండ్ల కులం పేరుమీద తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు పొంది,పంచాయతీ ఎన్నికల్లో లబ్ధి పొందే ప్రయత్నం చేస్తోందని,తప్పుడు కుల ధృవీకరణ పత్రాలు పొందినట్లు తహశీల్దార్ నివేదిక ను జిల్లా కలెక్టర్ కు పంపించిన అట్టి సర్టిఫికెట్లు రద్దు చేయడంలో ఆలస్యం ఏంటో అర్థం కావడం లేదని,రాజకీయ నాయకుల ఒత్తిడితో చేస్తలేరా అని అన్నారు.తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాగానే బీసీ లకు 42% రిజర్వేషన్ డిక్లరేషన్ కల్పిస్తామని ప్రకటించినప్పటికీ, 42 % శాతం కాదుగా, ఉన్న 23 శాతం కూడా తీసేసి వాటిని 17 శాతానికి తగ్గించి తీసుకు వచ్చారు. వీటిలో కూడా కొంతమంది రెడ్డి కులవర్గానికి చెందిన వారు, దొంగ బీసీ సర్టిఫికెట్లు పుట్టించుకొని మేమే బీసీలం అంటూ, అసలైన బీసీ కులవర్గాలను అనగా తొక్కుతున్నారు. భూపాలపల్లి జిల్లా, మహాదేవపూర్ మండలం, కాళేశ్వరం గ్రామంలో సర్పంచ్ బీసీ రిజర్వేషన్ రాగ, రెడ్డి కులానికి చెంది బి ఆర్ ఎస్ నాయకులు మాజీ ఎంపీపీ, మాజీ సర్పంచ్, వారు వారి భర్త ఈ ఇద్దరు బీసీ గాండ్ల అని ఒక్క తప్పుడు కుల ధ్రువీకరణ పత్రాన్ని తీసుకొని, సర్పంచ్ ఎన్నికలలో పోటీ చేసేందుకు ప్రచారం చేస్తున్నారు. గతంలో పదవులలో ఉన్నప్పుడు డబ్బు సంపాదించానని విర్రవీగుతూ ఓటర్లకు అధిక డబ్బుల ఆశ చూపుతూ పదవి లాక్కునే ప్రయత్నం చేస్తున్నాడు. ఈ ప్రాంత మంత్రి వర్యులు తెలంగాణ





రాష్ట్రానికి రెండవ ముఖ్యమంత్రిగా చెప్పుకునే శ్రీధర్ బాబు మీరు ఇచ్చిన డిక్లరేషన్ పక్కనపెట్టి బీసీలకు మీ పార్టీ పరంగా 42% కల్పిస్తామని చెప్పినప్పటికీ, ఇలా రెడ్డి కులానికి చెందిన వారు అక్రమంగా బీసీ సర్టిఫికెట్లు తీసుకొని, బీసీలను రాజకీయంగా ఎదుగుకుండా అణగతొక్కుతున్నారు, ఇదేనా మీ ప్రభుత్వం తీరు బీసీ లకు ఇచ్చే రిజర్వేషన్. అయ్య మీరు ప్రభుత్వ పరంగా రిజర్వేషన్ ఇయ్యలేదు, పార్టీ పరంగా ఇయ్యలేదు, వచ్చినాటిని కూడా రెడ్డి కులానికి చెందిన నాయకులు దోచుకుంటుంటే మీ దృష్టికి తీసుకువచ్చిన కూడా, మీరు చూస్తూ ఊరుకోవడం ఏంటి..? ఇలా బీసీలకు అన్యాయం జరుగుతుంటే మీరు ఏం చేస్తున్నారని ప్రశ్నిస్తున్నాం. పలుమార్లు కలెక్టర్ కు, ఆర్డిఓ లకు, ఎమ్మార్వోలకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందించకపోవడంపై మీ వైఖరిని చెప్పాలని ప్రశ్నిస్తున్నాం.మంత్రి శ్రీధర్ బాబు మీరు బీసీల పక్షపాతి అని మాకు తెలుసు, బీసీలకు అన్యాయం జరుగుతుంటే మీరు ఎందుకు మౌనంగా ఉంటున్నారో మీ మౌనం వెనుక ఆంతర్యం ఏంటో మాకు చెప్పాలి, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బీసీల పక్షాన ఉంటుందని నమ్మి అధికారాన్ని కట్టబెడితే, ఇలా దొంగలకు కొమ్ము కాస్తుందని అనుకోలేదు. మంత్రి శ్రీధర్ బాబు బీసీల ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకొని, ఈ దొంగ సర్టిఫికెట్స్ రద్దుచేసి బీసీలకు సరైన న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నాం.లేదంటే తెలంగాణ రాష్ట్ర బీసీలను ఏకం చేసి కాటారం సబ్ డివిజన్ నడి ఒడ్డున పెద్ద ఎత్తున ధర్నా చేసి దిగ్బంధం చేస్తామని హెచ్చరిస్తున్నాం. బీసీలకు అన్యాయం చేసిన ఏ పార్టీకి కూడా పుట్టగదు లేకుండా పోయాయని, మీకు ఇదే గతి పట్టకుండా ఉండాలంటే బీసీలకు న్యాయం చేయాలని కోరుతున్నాం. ఈ విషయంపై రాష్ట్ర బీసీ సంఘాల నాయకులను మంత్రి పొన్నం ప్రభాకర్ అలాగే సీనియర్ నాయకులు విహెచ్. హనుమంతరావు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, రాజ్యసభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య, వీరితోపాటు విశారదన్ మహరాజ్ దళిత సంఘాల నాయకులైన మందకృష్ణ మాదిగ అన్న గారిని, మిగతా వివిధ కుల సంఘాల నాయకులను కలిసి ఈ సమస్యపై పోరాటం చేస్తామని తెలియజేస్తున్నాం.

### అయ్యా పుట్ట మధు

బహుజన వాదాన్ని బలంగా వినిపిస్తూ బహుజన రాజ్యాధికారం దిశగా ప్రయాణం చేస్తానని ప్రగాఢ బాలు పలుకుతూన్న మాజీ మంథని శాసనసభ్యుడు పుట్ట మధు, ఇదేనా నీ బహుజన వాదం, బీఆర్ఎస్ నాయకుల బీసీ లను అనుగదొక్కుతుంటే చూస్తూ ఊరుకుంటున్నావు, మీ బీఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ ఎంపీపీ,మాజీ సర్పంచ్ వారి భర్త ఇద్దరు బీసీ దొంగ సర్టిఫికెట్లు తీసుకొని, బీసీలను రాజ్యాధికారం దక్కకుండా, స్థానిక సంస్థల్లో కూడా బీసీలను అనుగదొక్కే ప్రయత్నం చేస్తుంటే నువ్వు ఎందుకు మౌనంగా ఉంటున్నావ్, బీసీ ముసుగు వేసుకొని ఇంకా ప్రజల్లో ఎందుకు తిరుగుతున్నావు నీకు బీసీలపై నిజమైన ప్రేమ ఉంటే నీ నాయకుడిని వెంటనే ఊటు పార్టీ నుండి సస్పెండ్ చెయ్, లేదంటే నీ పార్టీకి నీకు మంథనిలో ఇదే గతి పడుతుంది, బీసీలంతా మళ్ళీ గుణపాఠం చెప్పడం తప్పదు.ఈ విషయంపై టిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కలిసి నీ బహుజన వాదం ముసుకును విప్పుతామని హెచ్చరిస్తున్నాం. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు ఎస్ కె జానీ, సలహాదారు మెంగాని అశోక్,ఉప ప్రధాన కార్యదర్శి దూది శ్రీనివాస్,ఉప అధ్యక్షులు మాచర్ల కిరణ్ కుమార్, గోర దేవయ్య, కంకణాల బాపు, కోశాధికారి బొల్లం సురేష్, కార్యవర్గ సభ్యులు సల్వాల శంకరయ్య, మొగిలి, ,శనిగరం శంకరయ్య,జక్కం మొగిలి,పసునూటి శ్రీనివాస్,గోర శ్రీకాంత్, బొల్లం కిషన్,తదితరులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్ రహిత సమాజం కోసం కృషి చేద్దాం

## డీఎంహెచ్ వో గోపాల్ రావు

## ములుగులో ర్యాలీ

ములుగు, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ సూర్య : ఎయిడ్స్ రహిత సమాజంకోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, హెచ్ఐవీ, ఎయిడ్స్ పట్ల అవగాహన పెంచుకోవాలని జిల్లా వైద్యాధికారి డాక్టర్ గోపాల్ రావు సూచించారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా ములుగులో ర్యాలీ నిర్వహించిన అనంతరం జరిగిన సమావేశంలో వైద్య ఆరోగ్య సిబ్బందికి అవగాహన కల్పించారు. ఈ





సందర్భంగా డీఎంహెచ్వో మాట్లాడుతూ.. హెచ్ఐవి, ఎయిడ్స్ కు మందు లేదని, నివారణ ఒక్కటే మార్గమన్నారు. వ్యాధి నిర్ధారణ, వ్యాధి వ్యాపించే విధానం, తీసుకోవాల్సిన చికిత్స పట్ల ప్రజలలో అవగాహన పెంచాలన్నారు. ఈ వ్యాధి రక్త మార్పిడి, మత్తు ఇంజక్షన్లకు అలవాటు పడినవారి నుంచి సెక్సువల్ ట్రాన్స్మిషన్, తల్లి నుంచి బిడ్డకు ఒకరి నుంచి ఇంకొకరికి వ్యాప్తి జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబీ, లెప్రసీ, హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ చంద్రకాంత్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్స్ శ్రీకాంత్, రణధీర్, డీపీఎంవో సంజీవరావు, డెమో సంపత్, ఏఎంఓ దుర్గారావు, హెచ్ఐవి ఎయిడ్స్ నియంత్రణ డిస్ట్రిక్ట్ ప్రోగ్రాం మేనేజర్ నీలిమ, సూపర్వైజర్స్ సురేష్ బాబు, దేవేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ఆనంద ధర్మశాస్త్ర ఆలయంలో

# సామూహిక భిక్షలు



కాటారం, డిసెంబర్ 01, మేజర్ సూర్య న్యూస్:కాటారం మండల కేంద్రంలోని శ్రీ ఆనంద ధర్మ శాస్త అయ్యప్పస్వామి ఆలయంలో నేటి నుండి సామూహిక భిక్ష లు ప్రారంభించినట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఆలయం ఏర్పడినప్పటి నుండి ప్రతి సంవత్సరం డిసెంబర్ 1వ తేదీ నుండి జనవరి 15వ తేదీ వరకు మాలధారణ స్వాములకు ప్రతిరోజు భిక్ష పెట్టడం అయినాయితీగా వస్తుందని, ఈ సంవత్సరం కూడా దాతల సహకారంతో ప్రతిరోజు బిక్షలు పెడుతున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సోమవారం మేకల రాజేందర్ కుమారుడు ధ్రువ పుట్టినరోజు సందర్భంగా, పెద్ది ఆంజనేయులు (రిటైడ్ ఎంపీడిఓ) లు ఇద్దరు కలిసి సంయుక్తంగా స్వాములకు భిక్ష ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఆలయంలో జరుగుతున్న సామూహిక భిక్షులకు దాతలు ముందుకు రావాలని ఆలయ కమిటీ నిర్వాహకులు కోరారు.



## కాళేశ్వరం బీసీ జేఏసీ సంఘం అధ్యక్షులుగా అడప సమ్మయ్య

కాళేశ్వరం డిసెంబరు 1 మేజర్ న్యూస్ సూర్య: జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరం బీసీ కుల జేఏసీ అధ్యక్షులుగా అడప సమ్మయ్య ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాళేశ్వరం లోని ప్రధాన కూడలిలో జాతీయ బీసీ సంఘం భూపాలపల్లి జిల్లా ఇంచార్జ్ విజయగిరి సమ్మయ్య, సముద్రాల తిరుపతి,జిల్లా గాండ్ల సంఘం నాయకులు వెన్నంపల్లి మహేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులు ఎస్ కె జానీ, సలహాదారు మెంగాని అశోక్,ఉప ప్రధాన కార్యదర్శి దూది శ్రీనివాస్,ఉప అధ్యక్షులు మాచర్ల కిరణ్ కుమార్, గోర దేవయ్య, కంకణాల బాపు, కోశాధికారి బొల్లం సురేష్, ప్రచార కార్యదర్శి కీర్తి శంకర్,సోషల్ మీడియా బాద్యులు నాగుల సంతోష్, కార్యవర్గ సభ్యులు సల్పల శంకరయ్య, మొగిలి, నిట్టూరి సంతోష్,శనిగరం శంకరయ్య, జక్కంమొగిలి,పసునూటి శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు

## ఎన్నికల కమిషనర్ మార్గదర్శకాలను జాగ్రత్తగా పాటించాలి

### నామినేషన్ కేంద్రాలను పరిశీలించిన అదనపు జిల్లా కలెక్టర్ విజయలక్ష్మి



టేకుమట్ల డిసెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య : రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికల నియమావళిని, మార్గదర్శకాలను అనుసరించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని అదనపు జిల్లా కలెక్టర్ (స్థానిక సంస్థలు) ముఖ్య కార్యనిర్వహణ అధికారి విజయలక్ష్మి అన్నారు. జిల్లా ప్రజా పరిషత్ భూపాల్ పల్లి రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు 2025 , రెండవ విడత ఎన్నికలు లలో భాగంగా టేకుమట్ల మండలంలోని టేకుమట్ల, అంకుషాపూర్ క్లస్టర్ను సందర్శించి, కొనసాగుతున్న నామినేషన్ ప్రక్రియను సమీక్షించారు , నామినేషన్ల ప్రక్రియ, పూర్తయిన తర్వాత అన్ని నామినేషన్లను ఆలస్యం చేయకుండా టి పోల్ ఆన్లైన్లో అప్లోడ్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించినారు. ఎన్నికల కమిషనర్ జారీ చేసిన మార్గదర్శకాలను జాగ్రత్తగా పాటించాలని ఆన్లైన్ ప్రక్రియను వీలైనంత త్వరగా పూర్తి చేయాలని సూచించినారు. ఈ కార్యక్రమంలో శ్రీమతి పి అనిత, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, జి సురేష్ మండల పంచాయతీ అధికారి, సంబంధిత గ్రామపంచాయతీల స్టేజ్ 1 రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ పార్టీ లో చేరిన కాంగ్రెస్ నాయకులు



### బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే గండ్ర

టేకుమట్ల డిసెంబర్ 01 మేజర్ న్యూస్ సూర్య: భూపాలపల్లి నియోజకవర్గం, టేకుమట్ల మండల, రామకిష్టాపూర్ (టి) గ్రామ మాజీ సర్పంచ్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కట్ల సదయ్య,మండల యువజన కాంగ్రెస్ నాయకులు బోండ్ల మహేష్, ఉపాధ్యక్షులు బోలెడ్ల రాజేందర్ రెడ్డి,అచ్చే రవి, ప్రధాన కార్యదర్శి అటుకాల సురేష్,ప్రచార కార్యదర్శి కనుమల్ల కరుణాకర్, కోశాధికారి మడిపోజు సదానందం, సలుపాల కుమార్,రమేష్,పొలాల రాజిరెడ్డి,కొట్టే సురేందర్,అచ్చే రమేష్,సాద నరేష్, నరెడ్ల నితిన్, కొడగాని మల్లయ్య, సాద రాజేష్, బందేల రమేష్, అచ్చే సంతోష్,కొడగాని మల్లయ్య ఈరోజు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వారికీ బిఆర్ఎస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సట్ల రవి,మాజీ ఎంపీపీలు రెడ్డి మల్లారెడ్డి,స్నేహలత నరేష్,మాజీ ఎంపీటీసీ ఆది రఘు, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లేష్, సీనియర్ నాయకులు నిరంజన్, రాజు తదితరులు పాల్గొన్నారు.





## స్ట్రీట్ వెండర్లకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గొడుగుల పంపిణీ



ములుగు, డిసెంబర్1, మేజర్ న్యూస్ సూర్య : ములుగు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్ట్రీట్ వెండర్స్కు పెద్ద లయన్స్ గొడుగుల పంపిణీ కార్యక్రమం శనివారం ములుగు జిల్లా కేంద్రంలో నిర్వహించారు. నూతనంగా క్లబ్లో చేరిన సభ్యుల చేతుల మీదుగా ఈ గొడుగులను అందజేశారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దొంతి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రోడ్లపై కూరగాయలు, పండ్లు, ఇతర వస్తువులు అమ్ముకునే చిన్న వ్యాపారులకు వర్షం, ఎండ సమయంలో రక్షణగా ఉండేందుకు లయన్స్ గొడుగులు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేసే దిశగా క్లబ్ కృషి చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ చుంచు రమేష్, కోశాధికారి ఆడెపు రాజు, పీజెడ్సీ సానికొమ్మ రవీందర్ రెడ్డి, మాజీ అధ్యక్షులు మెరుగు రమేష్, కొండి సాంబశివ, దొంతి రెడ్డి బలరాం రెడ్డి, నూతన సభ్యులు సోమ నరసయ్య, డాక్టర్ ఎం.రాజా, రుద్రోజ్ వంశీ, రుద్రోజు ఆనంద్, గండ్రత్ శ్రీధర్, పెట్టెం రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## గంగదేవి పల్లిని సందర్శించిన స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు



గీసుగొండ డిసెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య)ఆదర్శ గ్రామం గంగదేవిపల్లి గ్రామాన్ని ములుగు జిల్లా,వెంకటాపురం మండలం కాఫెడ్ స్వచ్ఛంద సంస్థకు చెందిన ప్రతినిధులు సందర్శించినట్లు డిస్టిక్ ట్రైనింగ్ ఆఫీసర్,గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షుడు కూసం రాజమౌళి తెలిపారు.ములుగు జిల్లా వాజేడు మండలంలోని 132 గ్రామాల్లో కాపేడ్ స్వచ్ఛంద సంస్థ పలు కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.చిల్డ్రన్ పార్లమెంట్స్,యూత్ గ్రూపులు,మహిళా సంఘాలు,ఫార్మర్స్ ను చైతన్య పరిచే కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.గ్రామాభివృద్ధి కమిటీల పనితీరును,ప్రజల స్వచ్ఛంధ భాగస్వామ్యం,గ్రామానికి లభించిన రాష్ట్ర,జాతీయ స్థాయి అవార్డులు, ప్రభుత్వం ప్రత్యేకంగా అందించిన నిధులు,వినియోగం పై సంస్థ ప్రతినిధులకు వివరించినట్లు తెలిపారు.ప్రజల భాగస్వామ్యంతో గ్రామంలో జరిగిన అబివృద్ధిని చూసి ప్రశంసించినట్లు కూసం రాజమౌళి తెలిపారు.గ్రామంలో జరుగుతున్న అభివృద్ధిని ప్రత్యేకంగా చూడాలని గ్రామానికి వచ్చినట్లు సంస్థ డైరెక్టర్ తార్ధరాజు,కోఆర్డినేటర్లు హనుమంతు,రమేష్ తెలిపారు.

# అయ్యప్పస్వామి దేవాలయంలో వైభవంగా పడిపూజ

### 18 వ రోజుకు చేరుకున్న మహా అన్నదాన కార్యక్రమాలు

### కన్నుల పండుగగా అయ్యప్పస్వామి అభిషేకాలు

### వేలాదిగా హాజరైన మలాదారులు, భక్తులు

నర్సంపేట డిసెంబర్1 మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పట్టణంలోని శ్రీ ధర్మ శాస్త అయ్యప్ప స్వామి దేవాలయంలో 25 వ రజతోత్సవ మండల పూజలు ప్రారంభమైన నేపథ్యంలో సోమవారం అయ్యప్పస్వామి మహాదివ్య పడిపూజ వైభవంగా జరిగింది.నర్సంపేట శ్రీ ధర్మశాస్త అయ్యప్పస్వామి దేవాలయ చారిటబుల్ ట్రస్టు చైర్మన్ సింగిరికొండ మాధవశంకర్ గుప్తా,అధ్యక్షుడు సైపా సురేష్,ప్రధాన కార్యదర్శి చింతల కమలాకర్ రెడ్డి,కోశాధికారి దొడ్డ రవీందర్ గుప్తా సమక్షంలో నర్సంపేట పట్టణానికి చెందిన అన్నదమ్ములు మల్యాల శ్రీలత రాజు,సాగరిక ప్రవీణ్ కుమార్ దంపతుల వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆ కుటుంబ సభ్యులు పడిపూజను చేపట్టగా దేవాలయ ప్రధాన అర్చకులు దేవేశ్ మిశ్రా వేదమంత్రాలతో అయ్యప్పస్వామి పడిపూజను కన్నుల పండుగగా నిర్వహించారు.ఉదయం గర్భగుడిలో సుప్రభాతంతో





మొదలై గణపతిహోమం కార్యక్రమం,ప్రత్యేక పూజలు చేపట్టారు.అనంతరం అయ్యప్పస్వామికి అష్టాభిషేకాలు కళాశాభిషేకాలు చేయగా భక్తులు ఎంతగానో తరించిపోయారు.అయ్యప్ప స్వామిపైన వివిధ రకాల పుష్పాలతో సామూహిక పుష్పాభిషేకం నిర్వహించారు. అనంతరం దేవాలయం పదునెట్టాంబడిపై కర్పూరలో వెలిగించగా జ్యోతిరూపంలో కనిపించగా ఆలయ ప్రాంగణం చుట్టుపక్కల అయ్యప్పస్వామి నామస్మరణతో మారుమ్రోగింది.మండల పూజల్లో భాగంగా నిర్వహిస్తున్న మహా అన్నదాన కార్యక్రమం సోమవారం నాటికి 18 వ రోజుకు చేరుకున్న తరుణంలో అన్నదాతలుగా తుమ్మ రజిత రమేష్, సాయికిరణ్, బ్రాహ్మణపల్లి సునీత సుమన్, సింగరికొండ సుష్మ సతీష్ అభిరామ్ లు ఉన్నారు.దేవాలయంలో నిర్వహిస్తున్న సిల్వర్ జూబ్లీ మహోత్సవ వేడుకల్లో భాగంగా నిర్వహిస్తున్న పడిపూజలు అన్నదాన కార్యక్రమాలకు రోజురోజుకు భక్తుల తాకిడి పెరుగుతున్నది. సోమవారం మల్యాల శ్రీలత రాజు,మల్యాల సాగరిక ప్రవీణ్ కుమార్ దంపతుల చేపట్టిన మహా దివ్య పడిపూజకు సుమారు 3 వేల మంది భక్తులు,అయ్యప్ప మాలాదారులు భక్తులు హాజరుకాగ ఆలయం కిక్కిరిసిపోయింది.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు దోమకుంట్ల నందయ్య గురుస్వామి,శ్రీరాం ఈశ్వరయ్య భూపతి లక్ష్మీనారాయణ,బండారుపల్లి చెంచారావు,పాలకుర్తి శ్రీనివాస్,దొడ్డ వేణు, అనంతుల రాంనారాయణ, బీరం నాగిరెడ్డి,గురుస్వాములు సంజీవ రావు,బొట్ల నాగరాజు,యాదగిరి, రాయసాబ్,అంకూస్ గౌడ్, ఆలయ గుమస్తా దేశి రాము అర్చకులు ప్రాన్స్,శివాంకిత్ తో పాటు భక్తులు పాల్గొన్నారు.

# గుడుంబా స్థావరాలపై పోలీసుల మెరుపు దాడి



మహా ముత్తారం డిసెంబర్ 1 (మేజర్ న్యూస్ సూర్య): ముత్తారం మండలం రెడ్డిపల్లి గ్రామంలో పెద్ద మొత్తంలో గ్రామానికి చెందిన కొంతమంది వ్యక్తులు గుడుంబా తయారు చేసి చుట్టుపక్కల గ్రామాలకు సరఫరా చేస్తున్నారని పక్కా సమాచారంతో ఎస్ ఐ అడవి ముత్తారం మహేందర్ కుమార్, ఆధ్వర్యంలో సిబ్బందితో రెడ్డి పల్లి గ్రామం లో మెరుపు దాడి నిర్వహించగా సుమారు 251 లీటర్ల గుడుంబాను స్వాధీన పరుచుకుని 5500 లీటర్ల వైట్ షుగర్ వాష్ ను ధ్వంసం చేశారు. మరియు రెడ్డి పల్లి గ్రామానికి చెందిన 12 మంది వ్యక్తుల పైన కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. అనంతరం గ్రామస్తులతో మాట్లాడుతూ గుడుంబా అమ్మకమును వ్యాపారంగా మార్చుకున్న వ్యక్తులను గుర్తించి వారిని చట్టపరంగా శిక్షించడమే కాకుండా ప్రభుత్వపరంగా వారికి లభించే పథకాలను రద్దు చేయడం జరుగుతుందని. సాధ్యాసాధ్యాలను పరిశీలించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లి వారిని మరల గుడుంబా తయారీ వైపు వెళ్లకుండా సన్మార్గంలో వెళ్లే విధంగా కఠిన చర్యలు తీసుకోబడతాయని మహా ముత్తారం ఎస్ఐ హెచ్చరించారు . మరియు రెడ్డిపల్లి గ్రామంలో తన సిబ్బందితో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించి రానున్న గ్రామపంచాయతీ ఎలక్షన్లో ఓటర్లు స్వేచ్ఛాయుత వాతావరణం లో తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఎలక్షన్లో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ఓటర్లకు బాసటగా నిలుస్తారని అన్నారు.





## నామినేషన్ కేంద్రాలను సందర్శించిన అదనపు కలెక్టర్

పరకాల , డిసెంబర్01, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మండలం కామారెడ్డి పల్లి, నాగారం ,లక్ష్మీపూర్ క్లస్టర్ గ్రామపంచాయతీ కార్యాలయాలను సోమవారం హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, తహసిల్దార్ విజయలక్ష్మి, ఎంపీడీవో విమల తదితర అధికారులతో కలిసి నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను పరిశీలించారు. ఆయన వెంట సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలి

## జిల్లా అదనపు కలెక్టర్ అశోక్ కుమార్

చిట్యాల, డిసెంబర్ 1 మేజర్ న్యూస్: నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ అన్నారు. సోమవారం ఆయన మండలంలోని పలు ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కేంద్రాల్లో జరుగుతున్న కొనుగోలు ప్రక్రియ, రైతులకు అందిస్తున్న సేవలు, రికార్డు నిర్వహణపై సమగ్రంగా సమీక్షించారు. ఈ సందర్భంగా ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇన్చార్జ్‌కు నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ ధాన్యం కొనుగోలు చేయాలని, కొనుగోలు సంబంధించిన ప్రతి లావాదేవీని సరైన సీరియల్ నంబర్లతో, పారదర్శకంగా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి కొనుగోలు కేంద్రంలో నోటిస్ బోర్డును తప్పని సరిగా ఏర్పాటు చేసి, కేంద్ర వివరాలు, కొనుగోలు సమాచారం, ధరలు మొదలైన వివరాలను రైతులకు స్పష్టంగా చూపించాలని సూచించారు. శిక్షణ కార్యక్రమంలో ఇచ్చిన సూచనల ప్రకారం అన్ని రకాల రిజిస్టర్లు సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. వ్యవసాయాధికారులు ప్రతి రోజు కొనుగోలు కేంద్రాలను సందర్శించి, కొనుగోలు కార్యకలాపాలను పర్యవేక్షించి అవసరమైన సలహాలు, సూచనలు ఇవ్వాలని సూచించారు.తహశీల్దార్లు రోజూ కొనుగోలు కేంద్రాలను సందర్శించి, రైతులకు, కేంద్ర సిబ్బందికి నాణ్యత ప్రమాణాలు, ప్రభుత్వ మార్గదర్శకాలు వివరించి, కొనుగోలు ప్రక్రియలో ఎటువంటి అంతరాయం లేకుండా సాగేం లదుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఏవైనా సమస్యలు తలెత్తిన వెంటనే పరిష్కరించాలని, కొనుగోలు ప్రక్రియను



వేగవంతం చేయాలని, అలాగే ఓపిఎం ఎస్ ఎంట్రీలను ఆలస్యం చేయకుండా పూర్తి చేయాలని ఆయన సూచించారు. ప్రభుత్వ మార్గదర్శ కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ కిరణ్ కుమార్, చిట్యాల తహశీల్దార్ ఇమామ్ బాబా షేక్, వ్యవసాయ శాఖ అధికారులు, సివిల్ సప్లైస్ ఆర్ ఐ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు.





# మండలంలో వ్యవసాయ క్షేత్రాలను సందర్శించిన శాస్త్రవేత్తలు



తాడ్వాయి డిసెంబర్ 01మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని స్థానిక వ్యవసాయ శాఖ అధికారులతో పలు గ్రామాలను సోమవారం ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు వ్యవసాయ క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఇందులో భాగంగా మండలంలోని వెంగళపురం, జంపగవాయి గ్రామాలలోని వరి పంటలను కాటపురం గ్రామంలో మిరప పంటలను పరిశీలించారు.వరి పంట చాలా చోట్ల కోత దశకి వచ్చినట్లు గుర్తించారు.రాబోవు యాసంగిలో డబ్ల్యూ జి యల్ 962, 1537, ఆర్ ఎన్ ఆర్15048, కే ఎన్ ఎం 1638, కే ఎన్ ఎం118, జేజిఎల్ 24423 తదితర వరి పంట రకాలు సాగు తెసుకోవాలని శాస్త్రవేత్తలు రైతులకు సూచించారు. సకాలంలో సమయానికి వరినాట్లు పూర్తి చెయ్యాలని కోరారు. దీనితోపాటు సస్యరక్షణకు తీసుకోవలసిన జాగ్రత్తలు, పురుగుమందుల వాడకం, పిచికారి, వరి నాట్లకు ముందు చేపట్టాల్సిన అంశాలను వ్యవసాయదారులకు అవగాహన కల్పించారు.పంటలలో సమస్యల పరిష్కారానికి స్థానిక వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించాలని సూచించారు.వ్యవసాయ అధికారుల సూచనలు సలహాలు పాటిస్తూ పలు రకాల పంటలలో దిగుబడులు సాధించాలని వివరించారు.

కార్యక్రమంలో వరంగల్ ప్రాంతీయ పరిశోధన కేంద్రం వ్యవసాయ శాస్త్రవేత్తలు డాక్టర్ ఆర్ శ్రావణ్ కుమార్, డాక్టర్ వై హరి, డాక్టర్ జే భార్గవి, మానస బి మానస మాధవి, స్థానిక మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ వ్యవసాయ విస్తీర్ణ అధికారులు దుర్గాప్రసాద్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీకి యువతే బలం

## బీజేపీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం




ములుగు రూరల్, డిసెంబర్ 01 (మేజర్ న్యూస్ సూర్య) భారతీయ జనతా పార్టీకి యువతే బలమని, ప్రధాని నరేంద్ర మోదీ చేపట్టే కార్యక్రమాలతో యువత అంతా భీజేపీ వైపు అడుగులు వేస్తున్నారని పార్టీ జిల్లా అధ్యక్షుడు సిరికొండ బలరాం అన్నారు. బీజేపీ ములుగు మండల అధ్యక్షుడు రాయంచు నాగరాజు అధ్యక్షతన మండల పరిధి అబ్బాపూర్ గ్రామానికి చెందిన తప్పట్ల భాస్కర్, గువ్వ రాజు,మోలుగురి సురేష్, తప్పట్ల రంజిత్, తప్పట్ల రమేష్, తప్పట్ల శంకర్ లతోపాటు పలువురు యువకులు బీజేపీలో చేరగా జిల్లా అధ్యక్షుడు ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీని ఆదర్శంగా తీసుకొని పార్టీ ఆధ్వర్యంలో నిలబెట్టిన అభ్యర్థుల గెలుపుకు యువత కృషి చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ పంచాయతీలకు వస్తున్నటువంటి నిధులు అన్నీ కేంద్రంలో ఉన్న బిజెపి ఇస్తున్నదని, కేంద్ర ప్రభుత్వ పథకాలతో గ్రామాలు అభివృద్ధి చెందుతున్నాయనే విషయాన్ని గ్రామాల్లో ప్రజలకు తెలియజేయాలని ఆయన కోరారు. పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్త సురేందర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణకర్ రావు, అల్లె శోభన్, జిల్లా కోశాధికారి గంగిశెట్టి రాజకుమార్ కార్యాలయ కార్యదర్శి సూర్యదేవర విశ్వనాథ్, గాదం కుమార్, యాద సంపత్,బొజ్జ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా సైన్స్ ఫేర్ లో సత్తాచాటిన లయోల స్కూల్ విద్యార్థులు



స్టేషన్ ఘనపూర్, డిసెంబర్ 01,మేజర్ న్యూస్ (సూర్య):జనగామ జిల్లా కేంద్రంలోని సాన్ మారియా స్కూలులో నవంబర్ 27,28,29 తేదీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫేర్ ఎగ్జిబిషన్ లో స్టేషన్ ఘనపూర్ మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి లోని లయోల హై స్కూల్ విద్యార్థులు సత్తా చాటారు. ఇందులో సుమారు 8 మంది విద్యార్థులు పాల్గొన్నారు.సీనియర్ విభాగంలో ఇద్దరు విద్యార్థులు ,జూనియర్ విభాగం నుంచి ఒకరు ఎంపికయ్యారు.సీనియర్ విభాగంలో 10 వతరగతి విద్యార్థి ఎ. పునీత్ వేస్ట్ మేనేజ్మెంట్ అండ్ ఆల్టర్ నేటివ్ ప్లాస్టిక్ లో మొదటి బహుమతిసాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కాగా ,8 వ తరగతి విద్యార్థిని ఇ. స్వస్తిక ఆర్తి జిల్లా స్థాయి వాటర్ కన్జర్వేషన్ అండ్ మేనేజ్ మెంట్ లో ద్వితీయ బహుమతి సాధించగా జూనియర్ విభాగంలో 7 వతరగతి చదువుతున్న పి.అక్షిత ఎమర్జింగ్ టెక్నాలజీ జిల్లాస్థాయిలో ద్వితీయ బహుమతి సాధించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్, జిల్లా విద్యా శాఖ అధికారి,జిల్లా డిఎస్ వో విద్యార్థులను అభినందించారు.అదేవిధంగా బహుమతులు పొందిన విద్యార్థులతోపాటు సైన్స్ఫేర్ లో పాల్గొన్న విద్యార్థులను పాఠశాల కరస్పాండెంట్ పాలకుర్తి శ్రీధర్,యాజమాన్య సభ్యులు మండల శంకర్,సాంబరి సత్యనారాయణ,ప్రిన్సిపాల్ వై.శ్రీనివాస్ సోమవారం అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం టి.మధు,కె. రమేష్, సీ హెచ్ శ్రీధర్,టి.రజిత, టి.వసంత,కె. కవిత,ఇ. రవీందర్, కె. శ్రీనివాస్,టి.రాజు,ఇ. ఎలేంద్ర,ఎం.లలిత,ఎస్. శ్రీలత,పీఈటి సీ హెచ్. సుధాకర్, బి.సుస్మా,జి. అనిత తదితరులు పాల్గొన్నారు.

# పార్లమెంటు సమావేశాలలో బీసీ బిల్లులు ఆమోదించాలి

## - ఇండియా కూటమి సభ్యులు కేంద్రంపై ఒత్తిడి తేవాలి
## - బిసి హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రాములు

హనుమకొండ టౌన్, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ సూర్య, ప్రారంభమైన పార్లమెంటు శీతా కాల సమావేశాలలో బిజెపి ప్రభుత్వం బీసీల బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించాలని అందుకు కాంగ్రెస్ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, ఇండియా కూటమి సభ్యులు కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచి పోరాడి సాధించాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర అధ్యక్షుడు తాటిపాముల వెంకట్రాములు డిమాండ్ చేశారు. 19వ తేదీ వరకు కొనసాగే సమావేశాలలో కొత్తగా 14బిల్లులను ప్రవేశపెడతామని కేంద్రం ప్రకటించిందని కానీ అందులో బీసీల రిజర్వేషన్లకు సంబంధించిన బిల్లులు లేకపోవడం అత్యంత దుర్మార్గ మన్నారు. తెలంగాణ రాష్ట్ర శాసనసభ ఆమోదించి పంపిన బీసీలకు విద్యా ఉద్యోగ రంగాల్లో మరియు స్థానిక సంస్థలలో 42 శాతం రిజర్వేషన్ల బిల్లులను పార్లమెంట్ లో పెట్టి ఆమోదించే విధంగా కాంగ్రెస్ ఇండియా కూటమి ఎంపీలు పోరాడాలని లేనిచో బీసీల విశ్వాసాన్ని కోల్పోతారని హెచ్చరించారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న బీసీల ఉద్యమాలను దృష్టిలో పెట్టుకొని చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించే బిల్లును ఈ సమావేశాల్లోనే ఎన్డీఏ ప్రభుత్వం ప్రవేశపెట్టి ఆమోదించాలన్నారు. లేనిచో బీసీల పోరాటాలు ఉధృతమైతే అందుకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. బీసీ రిజర్వేషన్లతో పాటు మహిళా రిజర్వేషన్లలో బీసీ కోటా, బిసి మంత్రిత్వ శాఖ ఏర్పాటు, జనాభాలో సభానికి పైగా ఉన్న బీసీల సంక్షేమానికి అభివృద్ధికి పెద్ద మొత్తంలో నిధులు కేటాయించాలని తదితర డిమాండ్స్ సాధన కు, అంతిమంగా రాజ్యాధికారం కోసం బీసీలుసమైక్య పోరాటాలకు సమయత్తం కావాలని వెంకట్రాములు పిలుపునిచ్చారు.



# మేనిఫెస్టోతో ముందుకు వచ్చిన సర్పంచ్ అభ్యర్థి



## - పోన్నోటి బాలాజీ

దంతాలపల్లి,డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా అధికార పార్టీ నుండి ప్రభుత్వ విప్,డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆశీర్వాదంతో బరిలో ఉంటున్నానని పొన్నోటి బాలాజీ తెలిపారు. సోమవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసిన అనంతరం 9 వాగ్దానాలతో కూడిన మేనిఫెస్టో ను విడుదల చేశాడు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోతుల బెడద నివారణ కమిటీ ఏర్పాటు చేసి గ్రామ ప్రజలు, రైతులకు కోతుల బెడద నుండి విముక్తి కల్పించుటకు సొంత ఖర్చులతో నివారణ కమిటీ వేసి నిరంతర ప్రక్రియగా కొనసాగిస్తానని అన్నాడు. ఇండ్లు లేని వారికి ఇందిరమ్మ ఇండ్లు, ప్రధాన కూడళ్ళలో సీసీ కెమెరాల ఏర్పాటు,సైడ్ కాలువలు,సిసి రోడ్ల నిర్మాణం, బతుకమ్మ ఘాట్, ప్రధాన కూడలిలో హైమాస్కస్ టవర్ లైటింగ్,వైకుంఠధామానికి సోలార్ లైట్లు, చెరువు కట్టల పునరుద్ధరణ, యువతకు ఇండోర్ స్టేడి యం, ఓపెన్ జిమ్ మొదలైన వాటితో పాటు ప్రభుత్వ పథకాలను,సంక్షేమ పథకాలను ప్రతి గడపకు చేరేలా అన్ని విధాలుగా గ్రామ అభివృద్ధికి పాటుపడతానని ఆశీర్వదించి గెలిపించాలని గ్రామ ప్రజలను కార్యకర్తలను,నాయకులను కోరారు. కార్యక్రమంలో ఏల్లు శ్రీనివాస్ రెడ్డి,నెమ్మది యాకయ్య, మహిళా నాయకురాలు గిర్వాణి, బోల్లు వీరన్న,సతీష్,నెహ్రూ తదితరులు పాల్గొన్నారు.







# అభివృద్ధి చేస్తా ఆశీర్వదించండి

## - పెద్దముప్పారం గ్రామ స్వతంత్ర అభ్యర్థి కందిమల్ల భరత్ బాబు





దంతాలపల్లి, డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని పెద్దముప్పారం గ్రామ సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా కందిమల్ల భరత్ బాబు సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాల క్రితం మా నాన్న కందిమల్ల అశోక్ బాబు గ్రామ సర్పంచిగా ఎన్నుకోబడి గ్రామాభివృద్ధికి కృషి చేశాడని, గ్రామంలో ప్రధాన సమస్య అయిన త్రాగునీటి సమస్యను తీర్చాడని, ముప్పై సంవత్సరాల తర్వాత బీసీ రిజర్వేషన్ వచ్చిందని కందిమల్ల అశోక్ బాబు ఆశయాలను నెరవేర్చడానికి, గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఒకసారి ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తానని కందిమల్ల భరత్ బాబు గ్రామస్తులను కోరారు.కార్యక్రమంలో మార్త నాగార్జున,మిడతపల్లి వెంకన్న,నట్టి వెంకటేశ్వర్లు,పోలేపల్లి రమణ శర్మ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్‌లో చేరిక



దంతాలపల్లి,డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ నాయకులు సేను రాజేష్,వీరబోయిన కిషోర్ ల ఆధ్వర్యంలో సోమవారం మాజీ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. చేరిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు భూతం రామారావు,భూతం కృష్ణ,అల్లం శ్రీను,తూర్పాటి శంకర్,భూతం సింహాద్రి,కిన్నెర సాయితో పాటు 20 మంది కార్యకర్తలు ఉన్నారు.ఈ సందర్భంగా భూతం రామారావు మాట్లాడుతూ డోర్నకల్ నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత డిఎస్ రెడ్యానాయక్ మీద అభిమానంతో బిఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.కార్యక్రమంలో నాయిని శ్రీనివాస్ రెడ్డి,ఎల్లు కృష్ణారెడ్డి,బండి రాము తదితరులు పాల్గొన్నారు.

# విభిన్న ప్రతిభావంతుల క్రీడోత్సవాలు నేడే ప్రారంభం

## - శ్రీ వెంకటేశ్వర మండల సమైక్య వారి ఆధ్వర్యంలో

కొడకండ్ల డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) : మంగళవారం రోజున శ్రీ వెంకటేశ్వర మండల సమైక్య ఆవరణంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా దివ్యాంగులకి క్రీడోత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. కావున మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన విభిన్న ప్రతిభావంతులు వారికి ఇష్టమైనటువంటి రంగాలలో రాణించి, వారు ఏ ఏ క్రీడారంగంలో ఆసక్తి ఉందో తెలియపరచి వారికి ఇష్టమైన రంగాలలో ఆటల పోటీలు నిర్వహించి అందులో గెలిచిన వారికి బహుమతులు కూడా ప్రధానం చేయడం జరుగుతుంది.

# దివ్యాంగుల పునరావాస కేంద్రం ప్రారంభం





కొడకండ్ల,డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) దివ్యాంగుల పునరావాస కేంద్రం కొడకండ్ల లో శ్రీ వెంకటేశ్వర మండల సమైక్య ఆధ్వర్యంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాల్లో భాగంగా కన్వర్జెన్సీ సమావేశం మరియు మానసిక దివ్యాంగుల తల్లిదండ్రుల సమావేశం గూర్చి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిపిఎంపీడబ్ల్యుడి శ్రీనివాస్ మాట్లాడుతూ మన జనగామ జిల్లాలో, కొడకండ్ల నర్మెట్ట రఘునాథపల్లి మండలాల్లో దివ్యాంగుల పునరావాస కేంద్రాలను సెర్ప్ ఆధ్వర్యంలో నడిపి స్తున్నాము. అందులో భాగంగా సోమవారం అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వారోత్సవాలను పురస్కరించుకొని లైన్ డిపార్ట్మెంట్స్ తో కలుపుకొని కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. మరియు మానసిక వికలాంగుల తల్లిదండ్రులతో పునరావాస కేంద్రం కి వచ్చిన తర్వాత వచ్చిన మార్పులని మరియు వారి యొక్క సమస్యలను తెలుసుకున్నారు. ప్రతిరోజు ఇంకా ఎక్కువ మందికి పూర్తి సర్వీస్ అందించాలని సిబ్బందికి సూచనలు చేశారు. ఫిజియోథెరపీ సర్వీస్ మరియు స్పీచ్ థెరపీ ఎంఆర్పిసిలిజేషన్ సంబంధించిన తెరపి సేవలు పిల్లలకు చాలా అవసరమని చెప్పారు ప్రవేట్ హాస్పిటల్ కి వెళ్తే ఎన్నో డబ్బులు ఖర్చు అవుతాయని ఎలాంటి ఖర్చు లేకుండా సెర్ప్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దివ్యాంగుల పునరావాస కేంద్రంలో ఎంతో మందికి ఉచిత తెరపిసేవలందిస్తున్నాము అన్నారు ఇట్టి సేవలను వినియోగిం చుకోవాలి అన్నారు ఈ యొక్క సెంటర్ ద్వారా పుట్టిన నాటి నుండి ఆరు సంవత్సరాల పిల్లలను గుర్తించి వారు ఏ విధమైనటువంటి లోపంతో బాధపడుతున్నారో వారికి ఏ రకమైనటువంటి ట్రీట్మెంట్ మన యొక్క సెంటర్ ద్వారా ఇప్పిస్తే తిరిగి వాళ్లు మామూలు స్థితికి వచ్చినప్పుడు ఈ యొక్క సెంటర్ యొక్క అభివృద్ధి అనేది తెలుసుకొని సుదూర ప్రాంతాలకు వెళ్లకుండా ఈ యొక్క నైబర్హుడ్ సెంటర్ ద్వారా అనేక కార్యక్రమాలు చేపట్టవచ్చు అని తెలియజేయడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో సీసీలు యాకయ్య, దండంపల్లి సోమయ్య, తిరుపతమ్మ, మరియు మల్లయ్య ప్రొఫెషనల్ ఫిజియోథెరపిస్ట్ సురేష్ కుమార్, ఎమ్మార్ స్పెషల్ ఎడిటర్ శ్యామల, స్పీచ్ థెరపిస్ట్ శిరీష, సిబిఆర్ ఎస్ వర్కర్ యాకయ్య, ఎన్ హెచ్ సి కార్యకర్త ఇందిరా, కవిత పాల్గొన్నారు. తల్లిదండ్రులు దివ్యాంగులు పాల్గొన్ననారు.



# ముల్కనూరు వైద్యాధికారికి జిల్లా ఉత్తమ పురస్కారం



భీమదేవరపల్లి, డిసెంబర్ 01(మేజర్ న్యూస్ సూర్య): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా ఆరోగ్య శాఖ ప్రకటించిన ఉత్తమ వైద్యాధికారి అవార్డును ముల్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా. ప్రదీప్ రెడ్డి కైవసం చేసుకున్నారు. ఎయిడ్స్, టీబీ వ్యాధిగ్రస్తులకు నిరంతర సేవలందిస్తూ ప్రజారోగ్య రంగంలో విశేష ప్రతిభను కనబరుస్తున్న ఆయన సేవలను అధికారులు అభినందించారు. ఈ సందర్భంగా హనుమకొండ డిఎంహెచ్ఓ డా. అప్పయ్య సోమవారం ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో డా. ప్రదీప్ రెడ్డికి ప్రశంసపత్రాన్ని అందజేశారు. గ్రామీణ ప్రజారోగ్య విభాగంలో కొత్త విధానాల అమలు, ఎయిడ్స్, టీబీ రోగుల గుర్తింపు, చికిత్స, అవగాహన పై సాధారణ ప్రజల్లో చైతన్యం తీసుకురావడంలో ఆయన చూపిన నిబద్ధత ప్రత్యేకంగా నిలిచిందని అధికారులు పేర్కొన్నారు. స్థానిక ప్రజలు, ఆరోగ్య సిబ్బంది డా. ప్రదీప్ రెడ్డి ఎంపికపై హర్షం వ్యక్తం చేస్తూ, ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామీణ ఆరోగ్య సేవల్లో అంకితభావంతో పనిచేసిన ఉత్తమ ఆశా కార్యకర్తగా రజిని సైతం ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు.

# నామినేషన్ కేంద్రాన్ని పరిశీలన రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మధుకర్ బాబు







దంతాలపల్లి, డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండల కేంద్రంలో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా సోమవారం పోలింగ్ కేంద్రాన్ని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు మధుకర్ బాబు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ రెండో విడత ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు మంగళవారం చివరి రోజు అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేసేందుకు ఎక్కువ వచ్చే అవకాశం ఉన్నందున రిటర్నింగ్ అధికారులు నామినేషన్లను స్వీకరణకు నామినేషన్ పత్రాలు, హెల్ప్ డెస్క్ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని,అభ్యర్థులు నిర్దేశించిన సమయంలోగా ఏర్పాటు చేసిన క్లస్టర్ గ్రామపంచాయతీలు నామినేషన్లు దాఖలు చేయాలన్నారు. నామినేషన్ కేంద్రాల్లో అవసరమైన సౌకర్యాలు మార్గదర్శకాలు అందుబాటులో ఉంచాలని అధికారులకు సూచించారు. అభ్యర్థులు ఆలస్యం చేయకుండా, నిర్ణీత సమయాల్లోనే నామినేషన్లు దాఖలు చేసుకోవాలన్నారు.వారి వెంట తహసిల్దార్ సునీల్ రెడ్డి,ఎంపీడీవో విజయ,స్థానిక ఎస్సై పిల్లల రాజు తదితరులు ఉన్నారు.

# వంగరలో ఎయిడ్స్ అవగాహన ర్యాలీ



భీమదేవరపల్లి, డిసెంబర్ 01 (మేజర్ న్యూస్ సూర్య): ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా వంగర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. హెచ్ఐవి, ఎయిడ్స్ నివారణపై ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకు చేపట్టిన ఈ ర్యాలీలో ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలీ సందర్భంగా హెచ్ఐవి సంక్రమించే మార్గాలు, జాగ్రత్తలు, ముందస్తు పరీక్షల ప్రాధాన్యంపై ప్రజలకు వివరించారు. ఎయిడ్స్ బాధితులను వివక్ష లేకుండా అండగా నిలవాలని, సమాజంలో సానుకూల వాతావరణం నెలకొల్పాలని ఆరోగ్య సిబ్బంది పిలుపునిచ్చారు. వంగర పిహెచ్సీలో హెచ్ఐవి పరీక్షలు సులభంగా అందుబాటులో ఉన్నాయని, ఎవరికైనా అనుమానం ఉన్న వెంటనే నిర్భయంగా పరీక్ష చేయించుకోవచ్చని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమంలో డా. రుబీనా, హెల్త్ సూపర్వైజర్ మోహన్, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# హనుమకొండ డిప్యూటీ డిఎంహెచ్వోగా డా. ప్రదీప్ రెడ్డి



భీమదేవరపల్లి, డిసెంబర్ 01 (మేజర్ న్యూస్ సూర్య): భీమదేవరపల్లి మండలంలోని ముల్కనూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పిహెచ్సి) వైద్యాధికారి డాక్టర్ ప్రదీప్ రెడ్డికి పదోన్నతి లభించింది. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నుంచి సోమవారం జారీ చేసిన ఉత్తర్వులతో ఆయనను హనుమకొండ డిప్యూటీ డీఎంహెచ్వోగా నియమించారు. దీంతో ముల్కనూరుతో పాటు మండల ప్రజల్లో హర్షం వ్యక్తమవుతోంది. డాక్టర్ ప్రదీప్ రెడ్డి పిహెచ్సి బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి గ్రామీణ ఆరోగ్య సేవలలో గణనీయమైన మార్పులు చోటుచేసుకున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. ముఖ్యంగా హెచ్ఐవి, ఎయిడ్స్, టిబి, మలేరియా వంటి ప్రజారోగ్య సమస్యలపై అవగాహన కార్యక్రమాలు, సమయానికి పరీక్షలు, చికిత్సా పద్ధతుల పర్యవేక్షణలో ఆయన ముందుండి కృషి చేశారు. ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం సందర్భంగా జిల్లా స్థాయిలో ఉత్తమ వైద్యాధికారిగా ఎంపిక కావడం ఆయన సేవలకు లభించిన గుర్తింపుగా భావిస్తున్నారు. మండలంలో మొబైల్ హెల్త్ సర్వీసులు, గర్భిణుల ఆరోగ్య పర్యవేక్షణ, అత్యవసర వైద్య సేవల బలోపేతానికి ఆయన చేసిన కృషి ప్రశంసనీయమని వైద్య ఆరోగ్యశాఖ అధికారులు వెల్లడించారు. గ్రామస్థాయి ఆరోగ్య సిబ్బందిని సమన్వయం చేస్తూ పహారా కార్యక్రమాలు, డోర్ టు డోర్ హెల్త్ సర్వేలు, వ్యాధుల నిరోధక చర్యలపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు అధికారులు గుర్తించారు. డిప్యూటీ డిఎంహెచ్వోగా పదోన్నతితో జిల్లా స్థాయి ప్రజారోగ్య కార్యక్రమాల అమలులో ఆయన మరింత కీలక భూమిక పోషిస్తారని శాఖ వర్గాలు తెలిపాయి. ఈ సందర్భంగా వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజా ప్రతినిధులు డాక్టర్ ప్రదీప్ రెడ్డికి అభినందనలు తెలిపారు.

# కాంగ్రెస్‌ని నమ్మి మోసపోతే గోసపడాల్సివస్తుంది

- మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్
- ప్రజలు ఆలోచించి ఓటువేసేలా కార్యకర్తల కార్యచరణ ఉండాలి



నెల్లికుదురు డిసెంబర్1మేజర్ న్యూస్(సూర్య) పదేళ్ల అభివృద్ధిని మరిచిపోయేలా మోసపూరిత వాగ్దానాలు చేసిగెలిచారని, తిరిగి మోసపోతే గోసపడాల్సి వస్తుందని మహబూబాబాద్ మాజీ శాసనసభ్యులుబానోత్ శంకర్ నాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులుపరిపాటి వెంకట్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా శంకర్ నాయక్ పాల్గొని మాట్లాడుతూ స్థానిక సంస్థలఎన్నికలలో బిఆర్ఎస్ సర్పంచులుగా గెలిచిన గ్రామాలలో అభివృద్ధికి నేనుభరోసా వహిస్తానని అన్నారు.పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఇంటికి వెళ్లికేంద్రంలో రాష్ట్రంలో ప్రజలపై జరిగే మోసాలను వివరిస్తూ గత పదేళ్ల పాలనలో ప్రజలకు జరిగిన అభివృద్ధి పనులను వివరిస్తూ ఆలోచించి ఓటు వేయండిఅనిప్రజలకు అర్థమయ్యేలా వివరించాలని అన్నారు. మండలంలో అతిగాకురిసినవర్షాలకుపెద్ద చెరువుల కట్టలు తెగిపోయి ఏడాది గడిచిపోయిన ఒక తట్టెడు మట్టిపోసింది లేదని,అదే బిఆర్ఎస్ అధికారంలో ఉన్నట్లయితే శంకర్ నాయక్ అనేవాడు 24 గంటల్లోనే చెరువులకు మం˜మ్మ త్తులు చేసేవాడని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వంలో కేవలం మహిళా పొదుపు సంఘా లలో ఉన్న మహిళలకు మాత్రమే అకౌం ట్లోకి డబ్బులు, చీరలు పంపిణీ చేశారని మిగి లిన ఆడవారు వారికి గుర్తు లేరా అని విమర్శించారు. మన ప్రభుత్వంలో రైతన్నకు ఎటువంటి మానసిక ఆందోళనలు లేకుండారైతే రాజుఅన్నట్లు సంతోషంగా వ్యవసాయం చేసుకు న్నారని అన్నారు.సన్న బియ్యం రైతులకు 500 బోనస్ అంటూ తెరపైకి వచ్చి ఎంతమందికి బోనస్ ఇచ్చారు అంటూప్రశ్నించారు. గిరిజనులు, బంజార,లంబాడి జాతులుఎటువంటి అబద్ధాలు ఆడకుండా మోసాలు చేయకుండా నిజాయితీగా ఉండే లక్షణం వారిదని కొంతమందిస్వలాభం కొరకు మన జాతి పరువు తీయకూడదని హెచ్చరి ంచారు.పార్టీ కోసం నిజాయితీగా శ్రమించే ఏ కార్యకర్తను ఏ నాయకుడిని పార్టీ వదులు కోదని,ఈ ఏడాది అంతా సర్పంచ్ ఎంపిటిసి జడ్పిటిసి అంటూ వరుసగా ఎన్నికలు వస్తూనే ఉంటాయని,నిజాయితీగా పనిచేసే ఏ నాయకుడిని అధిష్టానం మర్చిపోదని ఎవరు అనవస రమైన అపోహలు పెట్టుకోకూడదని, కలిసి కట్టుగా శ్రమించిబిఆర్ఎస్‌ని గెలిపించుకుందా మని అన్నారు.ఏ కార్యకర్త అయిన ఏ అధికారైన ప్రజల కోసం మాత్రమే పనిచేయాలని, ప్రభుత్వాలకు బానిసగా వ్యవహరించకూడదని అన్నారు.పార్టీకి వ్యతిరేకంగా ఎవరైనా వ్యవహరిస్తే వెంటనే సస్పెండ్ చేయడం జరుగుతుందని అన్నారు. ఈకార్యక్రమంలోమాజీ ఎంపీపీ ఎర్రబెల్లి మాధవి, బిఆర్ఎస్ మండల వెంకట్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వెన్నాకులశ్రీనివాస్,కోఆప్షన్ సభ్యులు రెహమాన్, పట్టణఅధ్యక్షుడు గొట్టిముక్కల ఆదిరెడ్డి, మాజీ ఎంపీటీసీల ఫోరం సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు బత్తిని అనిల్,భీముడు నాయక్, బిక్కు నాయక్, మీడియా ఇన్చార్జిఎడ్ల మహేష్,పాల్గొన్నారు.



# బీఆర్ఎస్‌లో పలువురి చేరిక

నడికూడ డిసెంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య మాజీ సీఎం కేసీఆర్ నాయకత్వంలో అమలైన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల వల్లే ప్రజలు మంచి రోజులు చూశారని, ఇలాంటి పాలన మరల రావాలంటే బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావాల్సిన అవసరం ఉందని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు.సోమవారం నడికూడ మండలంలోని రాయపర్తి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు,మాజీ సర్పంచ్ అకినపెల్లి లింగయ్య,నాయకులు కోడెపాక బాబులు, చెన్న గణేష్‌తో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి చల్లా ధర్మారెడ్డి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ అమలు చేయలేని హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను పూర్తిగా విస్మరిస్తోందని, దోపిడీ స్కాంలకే రేవంత్ రెడ్డి సర్కార్ ప్రాధాన్యత నిస్తున్నదని ఆరోపించారు. గ్రామ పంచాయతీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో పోటీచేస్తున్న అభ్యర్థులందరిని భారీ మెజారిటీలతో గెలిపించి కేసీఆర్‌కు, అలాగే తెలంగాణ భవిష్యత్‌కు బలమైన మద్దతు ఇవ్వాలని కోరారు. కాంగ్రెస్ మాయ మాటలకు మరోసారి మోసపోవద్దని ఆయన గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.



## ఘనంగా గోల్డెన్ వైన్స్ ప్రారంభం



ఇనుగుర్తి, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండల కేంద్రంలోని నెక్కొండ రోడ్డుకు ఏర్పాటుచేసిన నూతన గోల్డెన్ వైన్ షాపును సోమవారం ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్, ప్రస్తుత ధనసరి పిఎసిఎస్ చైర్మన్ అయిన మర్రి రంగారావు మరియు ఇనుగుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ రిబ్బన్ కట్ చేసి వైన్ షాపును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైన్ షాప్ యజమాని అయిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్,ఓబిసి టిపిసిసి వర్కింగ్ చైర్మన్ మేకల వీరన్న యాదవ్, వివిధ రాజకీయ పార్టీల నాయకులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

## బ్యాలెట్ బాక్స్‌ల పరిశీలన



ఇనుగుర్తి, డిసెంబరు 01, మేజర్ న్యూస్ (సూర్య): పంచాయతీ ఎన్నికలకు ఉపయోగించే బ్యాలెట్ బాక్సులను సోమవారం రాష్ట్ర సాధారణ ఎన్నికల పరిశీలకులు కే.మధుకర్ బాబు మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని సందర్శించి బ్యాలెట్ బాక్సును మరియు వాటిని భద్రపరిచిన గదులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఇనుగుర్తి మండల తహసిల్దార్ శ్రీనివాస్ మరియు ఎంపీడీవో పార్థసారధి ఉన్నారు.

## రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కి ఎంపికైన సిద్ధార్థ విద్యార్థిని

- విద్యార్థినిని అభినందించిన కంది గోపాల్ రెడ్డి



చెన్నారావుపేట డిసెంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్ లో 9వ తరగతి చదువుతున్న పల్లకొండ శ్లోక అనే విద్యార్థిని రాష్ట్రస్థాయి సైన్స్ ఫెయిర్ కు ఎంపికైనట్లు సిద్ధార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి సోమవారం తెలిపారు. ఇటీవల వరంగల్ జిల్లా కేంద్రంలోని తాళ్ల పద్మావతి ఇంటర్నేషనల్ పాఠశాలలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్ లో శ్లోక ప్రదర్శించిన ధాన్యం బస్తాలను తక్కువ సమయంలో యంత్రంతో నింపే పద్ధతి అనే అంశం కు జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ నెలలో రంగారెడ్డి జిల్లాలో నిర్వహించే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొన్నట్లు తెలిపారు అలాగే పాఠశాల చెందిన యాసం అనన్య ద్వితీయ బహుమతి .బోడ వేణు తృతీయ బహుమతి సాధించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో విద్యార్థులతో పాటు గైడ్ టీచర్ దామర గణేష్ ను ఉపాధ్యాయులతో పాటు విద్యార్థులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అండెం. కరుణాకర్ రెడ్డి. ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేసిన బొమ్మెళ్ళ నాగులు

## - పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు
## - ప్రజలు ఆశీర్వదిస్తే గ్రామాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతా



లింగాలఘణపురం డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) : సిరిపురం గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థి బొమ్మెళ్ళ నాగులు గ్రామ పంచాయతీ కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేశారు.కార్యకర్తలు ర్యాలీగా బయలుదేరి స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంకు చేరుకొని నామినేషన్ దరఖాస్తును అధికారులకు అందజేశారు.ప్రజలు ఆశీర్వదిస్తే సిరిపురం గ్రామపంచాయతీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుత అని నామినేషన్ దాఖలు చేసిన అనంతరం బొమ్మెళ్ళ నాగులు మాట్లాడుతూ ప్రజలు తనను ఆశీర్వదిస్తే సిరిపురం గ్రామ పంచాయతీని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతానని వెల్లడించారు. గ్రామంలో ఉన్న రహదారుల, డ్రైనేజ్ సమస్యల ను పరిష్కరించి వీధి వీధిలో విద్యుత్ వెలుగులను నింపుతానన్నారు. పారిశుద్ధ్యస మస్యను పరిష్కరించి డంపింగ్ యార్డ్ ను ఏర్పాటు చేసి పట్టణాన్ని ఎప్పటికప్పు డు పరిశుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకుంటానన్నారు. ప్రజా దర్బారు నిర్వహించి, తక్షణమే సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడించారు. గ్రామ పంచాయతీలో ఆహ్లాదకర వాతావరణన్ని నెలకొల్పు తామన్నారు.తాగునీటి సమస్య లేకుండా చూస్తానని, పటిష్ట చర్యలకు మాస్టర్ ప్లాన్ చేస్తామని వెల్లడించారు. విద్య, వైద్య, విద్యు త్తు సమస్యలు లేకుండా చూస్తానన్నారు. అదేవిధంగా యువతకు క్రీడ అభివృద్ధికి చేయూతనిస్తానన్నారు. నిరుద్యోగులకు గ్రంథాలయాన్ని మరింత అభివృద్ధి పరిచి వారి ఉపాధి,ఉద్యోగ అవకాశాలకు చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బసవగాని శ్రీనివాస్ గౌడ్, గ్రామ శాఖ అద్యక్షులు,ముఖ్య కార్యకర్తలు, నాయకులు,తదితరులు పాల్గోన్నారు

# బుజ్జగించినా, బేరసారాలు చేసినా తగ్గేదేలే...

## - పల్లెల్లో రాజకీయం రసవత్తరంగా మారింది
## - పార్టీ గుర్తులతో జరిగేవి కాకున్నా గ్రామాల్లో పట్టు సాధించాలనే లక్ష్యంతో ప్రధాన పార్టీలు ఎత్తుగడలతో ముందుకు సాగుతున్నాయి



లింగాలఘణపురం డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) : పల్లెల్లో రాజకీయం రసవత్తరంగా మారింది. పార్టీ గుర్తులతో జరిగేవి కాకున్నా గ్రామాల్లో పట్టు సాధించాలనే లక్ష్యంతో ప్రధాన పార్టీలు ఎత్తుగడలతో ముందుకు సాగుతున్నాయి. వ్యూహరచనలు చేస్తున్నాయి. అయితే పలు గ్రామ పంచాయతీల్లో రెబల్స్ బెడద ఎక్కువైంది.తొలి విడత నామినేషన్ల ఘట్టం ముగిసింది. ప్రతి గ్రామంలో ఇద్దరు లేదా ముగ్గురు ప్రధాన పార్టీల తరపున నామినేషన్ దాఖలు చేశారు. పార్టీ టికెట్ నాకంటే నాకంటూ రాజకీయ పార్టీల కార్యకర్తలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. పార్టీ టికెట్ సపోర్ట్ ఇవ్వకపోవడంతో ఆయా కార్యకర్తలు రెబల్స్ బాట పడుతున్నారు. ఏదేమైనా రెబల్స్ నామినేషన్లను ఉప ంహరించుకునేలా, ఆయా గ్రామాల్లో రాజు కుంటున్న కొత్త, పాత పంచాయతీతో నష్టం వాటిల్లకుండా తగిన చర్యలకు ఉప క్రమించినట్లు తెలుస్తోంది. ఆశావహులు ఎక్కువ ఉన్న పలు గ్రామాల్లో స్థానిక నాయ కుల ఆధ్వర్యంలో ఇప్పటికే బుజ్జగింపులతో పాటు బేరసారాలు నడుస్తున్నట్లు కాంగ్రెస్ పార్టీలో చర్చ జరుగుతుంది. లింగాల ఘణపురం మండలంలో ఇప్పటికే రెబల్స్ బెడద పుంజుకుంది. కొన్ని గ్రామ ంచాయతీలలో పార్టీ సపోర్ట్ లేకుం డానే ఆయాపార్టీ కార్య కర్తలు భారీ ర్యాలీలతో నామినేషన్లు వేశారు. దీంతో పార్టీ సపోర్టుతో పోటీ చేసిన వారు మాకు సపోర్ట్ చేయండి మహాప్రభో అంటూ వారిని వేడు కుం టున్నారు. లింగాలఘణపురం మండలం లోని కొన్ని గ్రామాల్లో పోటపోటీగా ఎన్నికలు జరిగేలా కనిపిస్తుంది. నామినేషన్లు వేసే టప్పుడు భారీ ఖర్చుతో, కొన్ని గ్రామాల్లోని నామినేషన్లు దాఖలు చేశారు. ఆయా పార్టీ కార్యకర్తలను ఎంత బుజ్జగించిన, బేరసారాలుచేసిన తగ్గేదేలేదంటూ నామినేషన్లు దాఖలు చేశారు.

# అభివృద్ధి చేస్తా అవకాశం ఇవ్వండి

## - బచ్చన్నపేట గ్రామ స్వతంత్ర అభ్యర్థి చింతల వెంకటయ్య



బచ్చన్నపేట డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): బచ్చన్నపేట మండలంలోని గ్రామ సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా చింతల వెంకటయ్య సోమవారం నామినేషన్ దాఖలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ అభివృద్ధి ద్వేయంగా గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని గ్రామంలో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఒకసారి ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తానని చింతల వెంకటయ్య గ్రామస్తులనుకోరారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరాకీలు లేక తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుంది

## - సలుగు శ్రీనాథ్ డెకరేషన్ నిర్వాహకులు



నెల్లికుదురు డిసెంబర్1 మేజర్ న్యూస్(సూర్య) ఇప్పటికే ఎటువంటి గిరాకిలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని,వచ్చే మూడు నెలల పాటు ఎటువంటి శుభకార్యాలు లేకపోవడంతో వ్యాపారాలు తీవ్రంగా నష్టంలోకి కూరుకుపోతున్నాయని శ్రీనాథ్ అన్నారు. సోమవారం నెల్లికుదురుకు చెందిన డెకరేషన్ సౌండ్ సిస్టంయాజమాని శ్రీనాథ్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ ఇప్పటికే ఫంక్షన్ హాల్స్,హొటల్ మేనేజ్మెంట్స్ అన్ని సౌకర్యాలు కల్పిస్తుండడంతో,సొంతంగా చిన్నచిన్న వ్యాపారాలు చేసుకునే మాలాంటి వారికి తీవ్రనష్టం వాటిల్లుతుందని, ఇటువంటి గిరాకీలులేక చేతినిండా పనిదొరకక, దొరికిన వారికి వేతనాలుఇవ్వడం కూడా కష్టతరం అయిపోయిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం స్పందించి చిన్నకారు వ్యాపారాలు చేసుకునే మాలాంటి వారికిచేదోడుగ నిలబడాలని కోరారు.

# ఎయిడ్స్ రహిత సమాజానికి కృషి చేద్దాం



దేవరుప్పుల డిసెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య): ఎయిడ్స్ రహిత సమాజ నిర్మాణానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని దేవరుప్పుల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ పూజ డాక్టర్ మనోజ్ అన్నారు. సోమవారం ప్రపంచ ఎయిడ్స్ నియంత్రణ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఎయిడ్స్ పై అవగాహన కల్పిస్తూ నినాదాలతో ర్యాలీ ప్రభుత్వ ఆసుపత్రి నుండి చౌరస్తా వరకు కొనసాగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హెచ్ఐవీ వైరస్ సోకకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సోకిన అనంతరం పాటించాల్సిన నియమ నిబంధనలు, వాడాల్సిన మందులపై విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్స్ దయామని సంపూర్ణ ల్యాబ్ టెక్నీషియన్ వేణు హెల్త్ అసిస్టెంట్ (మేల్) రామకృష్ణ ఏఎన్ఎం వసంత స్టాఫ్ నర్సులు ఆశ కార్యకర్తలు ఎంఎల్టి ఎంపీహెచ్డబ్ల్యు శిక్షణ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో బరిలో నిలిచేందుకు జంకుతున్న నేతలు

- గ్రామాల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపుతున్న ప్రైవేటు ఉద్యోగులు వ్యాపారస్తులు
- స్థానిక సంస్థల ఎన్నికలపై అధికారుల హడావిడి పట్టించుకోని సామాన్య జనం
- గ్రామాల్లో కానరాని ఎన్నికల సందడి



నడికుడ డిసెంబర్ 1 మేజర్ న్యూస్ సూర్య :గతంలో స్థానిక సంస్థల ఎన్నికలు వచ్చినాయి అంటే గ్రామాలలో హడావుడి కనిపించేది. అధికార ప్రతిపక్ష నేతలు పోటీపడి గ్రామాలలో వాడ్ల కులాల వారిగా సమావేశాలు ఏర్పాటు చేయడం రిజర్వేషన్ల మూలంగా అర్హతలు ఉన్న నేతలు సమావేశాలు ఏర్పాటు చేసి తాము ఎన్నికల బరిలో నిలుస్తున్నామని తమను ఆశీర్వదించాలని కోరుతూ ఉండేవారు. అధికారులు స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించేందుకు అన్ని ఏర్పాటు చేయడం నామినేషన్లు పూర్తవడం రెండో విడత కొనసాగుతున్న క్రమంలో ఎన్నికల బరిలో నిలిచేందుకు అభ్యర్థులు జంకుతున్నట్టు సమాచారం. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లు ప్రారంభమైనప్పటికీ ప్రజల్లో మాత్రం ఎలాంటి గ్రామాల్లో సందడి కానరావడం లేదు. ఇప్పటివరకు అధికార కాంగ్రెస్ పార్టీ ప్రతిపక్ష టిఆర్ఎస్ పార్టీ లలో క్రియాశీలకంగా పనిచేస్తున్న నేతలు స్థానిక సంస్థ ఎన్నికల్లో పోటీ చేయాలని ఆసక్తి కనబరిచినప్పటికీ అధికారులు ప్రకటించిన రిజర్వేషన్లు కొందరు నేతలకు పోటీ చేసేందుకు అవకాశం ఉండగా మరికొందరికి పోటీ చేసేందుకు అవకాశం లేకపోవడంతో గ్రామాలలో ఎన్నికల సందడి కానరావడం లేదు. అధికార కాంగ్రెస్ పార్టీ ప్రధాన ప్రతిపక్షమైన టిఆర్ఎస్ పార్టీ గ్రామాల వారిగా ఎన్నికల సమన్వయ కమిటీలను ఏర్పాటు చేసి గ్రామాలలో పార్టీ నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి సర్పంచ్ వార్డ్ మెంబర్ గా పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న నాయకుల వివరాలు సేకరిస్తుండడం ఈ సందర్భంగా సమన్వయకర్తలుగా వ్యవహరిస్తున్న నేతలు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసేందుకు బరిలో నిలవాలని అనుకునేవారు ఆర్థికంగా ఖర్చులను పెట్టుకునేందుకు సిద్ధంగా ఉండాలని అలాంటివారు మాత్రమే పేర్లను ఇవ్వాలని నేతలు కంగు తింటున్నట్టు సమాచారం. ఇప్పటివరకు వివిధ రాజకీయ పార్టీలలో క్రియాశీలకంగా పనిచేసిన నేతలు ప్రస్తుత పరిస్థితులలో పోటీ చేయాలంటే ఇబ్బందులు ఉన్నాయని ప్రస్తుత సర్పంచులు తన పదవీకాలంలో గ్రామానికి చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు చెల్లించాలని ఆందోళన కార్యక్రమాలు చేపట్టడం ఎమ్మెల్యేలు మంత్రులు అధికారులను కలిసి గ్రామంలో తాము చేసిన అభివృద్ధి పనులకుబిల్లులు బిల్లులు ఇప్పించుకోవాలని వేడుకోవడంతో పాటు వివిధ దశల్లో ఆందోళన కార్యక్రమం చేపట్టడం అవి స్థానిక పత్రికల్లో ప్రచురితం కావడం సర్పంచులు ఆర్థికంగా నష్టపోయామని లక్షల ఖర్చు చేసి గెలిచిన ఓడిన తాము ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందని బెంగ నాయకుల్లో కనిపిస్తుంది. ఒకవైపు అధికారులు స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్లకు ఎన్నికల కోసం అన్ని ఏర్పాటు చేయడం బరిలో నిలిచేందుకు కొందరు ఆసక్తికనాపరచకపోవడంతో ఇప్పటివరకు పట్టణాల్లో స్థిరపడి ఆర్థికంగా బలవంతులైన వారు తాము గ్రామాలకు వచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తామని ఎన్నికల్లో అవసరమైన ఖర్చులు భరిస్తామని సమన్వయ కర్తలకు అగ్ర నేతలకు స్పష్టం చేయడంతో కొన్ని గ్రామాలలో ఇప్పటివరకు కార్యకర్తలుగా చాలామంది అవుతున్న నేతలకు పట్టణాల నుండి గ్రామాలకు వచ్చి పోటీ చేసేందుకు ఆసక్తి ఉన్న నేతలకు మధ్యన పోటీ ఉంటుందని సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ రంగం సంక్షోభంలో ఉండడం పత్తి పంట రైతులు సాగు చేసి తీవ్రంగా నష్టపోవడం రాజకీయ నేతలు కూడా రైతులే కావడం వరి పంట సైతం పెట్టిన పెట్టుబడులు కూడా తిరిగిరాని పరిస్థితుల్లో గ్రామాల్లో కరువు తాండవిస్తుండడం ఈ పరిస్థితుల్లో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించేందుకు ప్రభుత్వం ముందుకు రావడం స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రజల్లో ఆసక్తి లేకపోవడం తెలిసిందే. గతంలో ఎన్నికల సందర్భంగా గ్రామాల్లో సందడి వాతావరణం ప్రస్తుత స్థానిక సంస్థల ఎన్నికల్లో నిశ్శబ్దంగా గ్రామాల్లో ఉండడం ఇక్కడ కూడా స్థానిక సంస్థలకు సంబంధించిన చర్చనీయా అంశం కూడా కాకపోవడం పలువురు ఆసక్తి కనబరిచినట్టు సమాచారం. ప్రస్తుత పరిస్థితుల్లో రైతులు యాసంగి పంటలకు సిద్ధంగా ఉండడం వాన కాలంలో వచ్చిన పంట నష్టాన్ని యాసింగి పంటలో తిరిగి పొందాలని పనులతో రైతులు ఉదయాన్నే వ్యవసాయ బావుల వద్దకు వెళ్లి పనులు చేసుకోవడం రైతులు రైతు కూలీలు సైతం వ్యవసాయ పనిలో నిమగ్నం కావడంతో ఎక్కడ ఎన్నికల సందడి కానరాకపోవడం గమనాభం.

## పంచాయితీ ఎన్నికల సందర్భంగా సన్నాహక సమావేశం

ఇనుగుర్తి, డిసెంబర్ 01, మేజర్ న్యూస్ (సూర్య): పంచాయతీ ఎన్నికల సందర్భంగా ఇనుగుర్తి మండలానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సర్పంచ్, వార్డ్ మెంబర్ అభ్యర్థులు, గ్రామ పార్టీ ఇంచార్జీలు,నాయకులతో సోమవారం మహబూబా బాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కొరకు ప్రతి ఒక్కరూ గడపగడపకు తిరిగి ప్రచారాన్ని ముమ్మరం చేయాలని,కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను మరియు వైఫల్యాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో తెలియజేయాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలు అన్ని బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయని అన్నారు.గతంలో ఇనుగుర్తి సర్పంచ్,ఎంపిటిసి అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన బేతమల్ల చంద్రయ్యను ఈసారి సర్పంచ్‌గా గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్న,మాజీ సర్పంచ్ దార్ల రామ్మూర్తి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బొబ్బిలి మహేందర్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు మరియు సర్పంచ్ అభ్యర్థి అయిన బేతమల్ల చంద్రయ్య, ప్రధాన కార్యదర్శి గండు నాగన్న, పింగిలి శ్రీనివాస్ అన్ని గ్రామాల బీఆర్ఎస్ సర్పంచ్, వార్డ్ అభ్యర్థులు, ముఖ్య సీనియర్ నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జీలు, వివిధ గ్రామాల యూత్,సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.



## జోరుగా నామినేషన్లు









దంతాలపల్లి,డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): దంతాలపల్లి మండలంలోని గ్రామాల్లో నామినేషన్ల పర్వం జోరుగా సాగుతుంది. అభ్యర్థులు పోటాపోటీగా నామినేషన్లు దాఖలు చేస్తున్నారు. నామినేషన్ కేంద్రాల వరకు మంది మార్బలంతో వెళ్లి తమ నామినేషన్లు సమర్పిస్తున్నారు. రెండవ రోజు సోమవారం ఉదయం ముహూర్తం బాగున్నదని అభ్యర్థులు నామినేషన్లు వేయడం మొదలుపెట్టారు. ఆర్వోలు సాయంత్రం ఐదు గంటల వరకు వచ్చిన వారి అందరి నామినేషన్లు స్వీకరించారు. మండలంలో రెండో రోజు 18 సర్పంచ్ స్థానాలకు బారీగా నామినేషన్లు దాఖలు అయ్యాయి. దంతాలపల్లి మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో బిజెపి పార్టీ నుండి చీకటి మహేష్, పెద్దముప్పారం గ్రామంలో అధికార కాంగ్రెస్ పార్టీ నుండి కసిరెడ్డి స్పందన,దాట్ల గ్రామం నుండి కొమ్మినేని మంజుల,కొమ్మినేని రాములమ్మలు నామినేషన్ దాఖలు చేశారు. కొమ్మినేని రాములమ్మ నామినేషన్ డబ్బుల కొరకు తన ఇద్దరు మనవరాలు ఊరిలో దాచుకున్న డబ్బుల్ని ఇవ్వడంతో గ్రామస్తులు అభినందించారు.బొడ్లాడ గ్రామం నుండి జలగం నరేందర్ నామినేషన్ దాఖలు చేశారు. ప్రతి గ్రామంలో అభ్యర్థులు గ్రామస్తులతో భారీ ర్యాలీతో వచ్చి నామినేషన్లను దాఖలు చేశారు.

## బయ్యారంలో వైభవంగా అయ్యప్ప స్వామి పడిపూజ



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 1.బయ్యారం మండల కేంద్రంలో అయ్యప్ప స్వామి వారి పడి పూజ రామగిరి గాంధీ స్వగృహంలో సోమవారం వైభవంగా నిర్వహించారు.గురు స్వామి పూర్ణచందర్ పడి పూజను భక్తి శ్రద్ధలతో పూజను వైభవంగా నిర్వహించారు.18 మెట్లకు పూజ చేసి పడి వెలిగించారు.అంతకు ముందు అయ్యప్ప స్వామికి పంచామృతంతో అభిషేకం నిర్వహించారు.అయ్యప్ప నామస్మరణతో బయ్యారం మండల కేంద్రం మొత్తం మార్మోగింది.ఈ కార్యక్రమంలో స్వాములు, మహేందర్,రమేష్ రెడ్డి, శ్రీను, నాగరాజు,సాయి,సుమన్,నరేష్,వీరన్న,లక్ష్మారెడ్డి,స్వాములు పాల్గొన్నారు.

# స్ట్రీట్ లైట్లను ప్రారంభించిన ఎమ్మెల్యే

**- బంధం చెరువును మరో ట్యాంక్ బండ్ గా తయారు చేస్తా**

**- మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్**



మహబూబాబాద్ టౌన్, డిసెంబర్ 01, మేజర్ న్యూస్(సూర్య): మహబూబాబాద్ పట్టణ అభివృద్ధిపై కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక ఫోకస్ పెట్టిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. సోమవారం మహబూబాబాద్ మున్సిపాలిటీ లోని నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక వరకు స్ట్రీట్ లైట్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీనాయక్ మాట్లాడుతూ... మహబూబాబాద్ పట్టణ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం 59 కోట్ల 62 లక్షలు మంజూరు చేసిందని, నెహ్రూ




సెంటర్ నుండి పత్తిపాక కు వెళ్లే రోడ్డు వైల్డ్ ను సహకరించాలని ఎమ్మెల్యే మురళీనాయక్ కోరారు. బంధం చెరువును మరో ట్యాంక్ బండుగా మారుస్తానని హామీ ఇచ్చారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కాంట్రాక్టర్లను తప్పిదం వల్ల నెహ్రూ సెంటర్ నుండి పత్తిపాక రోడ్లు ఆగిపోయాయని, సోనియమ్మ రాజ్యంలో ప్రజల దగ్గరికి ప్రజా పాలన వచ్చిందని , సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు, జిల్లా యువజన నాయకులు, పాల్గొన్నారు.

## ప్రజలకిచ్చిన హామీలను నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వం

**బీఆర్ఎస్ నాయకులు గడపగడప తిరిగి ప్రజలకు తెలియజేయాలి**

**మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్**



కేసముద్రం, డిసెంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య): రాష్ట్రంలో ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చుటలో కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని, ఈ విషయాన్ని బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గడపగడపకు తిరిగి ప్రజలకు తెలియ జేయాలని మహబూబా బాద్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో కేసముద్రం మండలంలోని వివిధ గ్రామాలలో సర్పంచ్,వార్డు మెంబర్లుగా పోటీ చేసిన అభ్యర్థులు గ్రామ ఇంచార్జీలు,గ్రామ నాయకులతో సోమవారం స్థానిక బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ..గడపగడపకు మన నాయకులు, కార్యకర్తలు తిరిగి ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన బోగస్ హామీలను వాళ్లకు అర్థమయ్యే రీతిలో ప్రచారం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన బోగస్ హామీల వల్ల ప్రజలు మోసపోయారని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో సర్వేలన్నీ బీఆర్ఎస్ పార్టీ వైపే ఉన్నాయన్నారు.ఈ సందర్భంగా వివిధ పార్టీలకు చెందిన వారు బీఆర్ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండలం లోని బీఆర్ఎస్ పార్టీ కేసముద్రం మండల అధ్యక్షులు మహమ్మద్ నజీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి కమటం శ్రీనివాస్, టౌన్ అధ్యక్షులు గుగులోత్ వీరు నాయక్, మాజీ జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, సీనియర్ నాయకులు నీలం దుర్గేష్, జాటోత్ హరీష్ నాయక్, మోడెం రవీందర్ గౌడ్ తోపాటు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు,పార్టీ ముఖ్య నాయకులు, గ్రామ పార్టీ ఇంచార్జీలు, మండలంలోని గ్రామాల యూత్, సోషల్ మీడియా నాయకులు పాల్గొన్నారు.

## ప్రచార ఖర్చులపై నిరంతర నిఘా

**- ఎన్నికల వ్యయ పరిశీలకులు శ్రీనివాస్ రావు**



బయ్యారం, మేజర్ న్యూస్ సూర్య,డిసెంబర్ 1.ఎన్నికల ప్రచారానికి సంబంధించి అభ్యర్థుల ఖర్చులపై నిరంతరం నిఘా ఉంచాలని ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు శ్రీనివాస్ రావు అన్నారు.మండలంలో పంచాయతీ ఎన్నికలు డిసెంబర్ 14న జరగనున్న నేపథ్యంలో సోమవారం మండల ఎంపీడీఓ కార్యాలయంలోని నామినేషన్ కేంద్రాన్ని ఎన్నికల వ్యయ ప్రత్యేక పరిశీలకులు శ్రీనివాసరావు పరిశీలించారు.అనంతరం ఎంపీడీఓ దీపికతో మాట్లాడుతూ మండలంలో పంచాయతీ ఎన్నికలను పగడ్బందీగా ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చూడాలని అభ్యర్థుల వ్యయలకు సంబంధించిన పరిశీలన చెయ్యాలన్నారు.ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ దైవాదినం తదితరులు పాల్గొన్నారు.

## సర్పంచ్‌గా ఎదల్ల పూలమ్మ ఏకగ్రీవం



నెల్లికుదురు డిసెంబర్1 మేజర్ న్యూస్(సూర్య) ప్రభుత్వం నిర్వహించే స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా మండలం లోని పార్వతమ్మ గూడెం గ్రామంలో సర్పంచ్ స్థానం జనరల్ లేడీ రిజర్వేషన్ కావడంతో ఏకగ్రీవంగా ఎన్నికైన కి.శే.ఎదల్ల కోమ్మల్ రెడ్డి సతిమణి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి మాతృమూర్తి ఎదల్లపూలమ్మను బరిలో నిలుపగా అధికార పార్టీబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి,ప్రతిపక్ష పార్టీ అయినబి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరిపాటివెంకట్రెడ్డి వంటి నేతలుచర్చలు జరిపి సర్పంచ్ అభ్యర్థిగా పూలమ్మను ఏకగ్రీవం అయినప్పటికీ అధికారికంగా డిసెంబర్ 3న ప్రకటించనున్నారు.పోటీ లేకుండా ఏకగ్రీవం కావడంతో గ్రామస్తులందరూ ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## తమ్మడపల్లి గ్రామ ప్రజల ఆశీర్వాదంతో సర్పంచ్ గా నామినేషన్ దాఖలు చేసిన బెజాడి సిద్ధులు



బచ్చన్నపేట డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) బచ్చన్నపేట మండలం తమ్మడపల్లి గ్రామ సర్పంచి అభ్యర్థిగా సబ్బండ వర్గాలు మద్దతుతోటి తమ్మడపల్లి గ్రామ సర్పంచ్ గా బెజాడి సిద్ధులు అట్టహాసంగా ఈరోజు నామినేషన్ దాఖలు చేయడం జరిగింది,వారితోపాటు వార్డు మెంబర్లుగా వారి ప్యానెల్ బృందం కూడా నామినేషన్ దాఖలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తమ్మడపల్లి గ్రామ సర్వోత్తముఖాభివృద్ధికి అన్ని రకాలుగా కృషి చేస్తామని గ్రామ అభివృద్ధి ద్వేయంగా పనిచేస్తానని గ్రామ సమస్యలు తమ సమస్యలుగా భావించి ముందుకెళ్తానని వారు తెలపడం జరిగింది.

## రైతులకు వెంటనే నగదు చెల్లించాలి

**- మార్కెట్ చైర్మన్ కు వినతిపత్రం అందజేత**



కేసముద్రం,డిసెంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో మార్క్ఫెడ్ ద్వారా మొక్కజొన్నలు కొనుగోలు చేసిన రైతులకు నెలల తరబడి ఒక్క పైసా కూడా చెల్లించలేదని, కాలయాపన జరుగుతు న్నందున రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారని,తక్షణమే సంబంధిత రైతులకు నగదు చెల్లించెలా చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డికి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గొడిశాల వెంకన్న, రైతు సంఘం జిల్లా కార్యదర్శి మార్తినేని పాపారావు, నాయకులు చాగంటి కిషన్,మోడం వెంకటేశ్వర్లు, కావటి నర్సయ్య,జల్లే జయరాజ్, ఎల్లయ్య పాల్గొన్నారు.

## బచ్చన్నపేట గ్రామాన్ని అభివృద్ధి చేసి చూపిస్తా ఆశీర్వదించండి

**- బచ్చన్నపేట గ్రామ స్వతంత్ర అభ్యర్థి పైసా రాజశేఖర్,ఎంటెక్**





బచ్చన్నపేట డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య): బచ్చన్నపేట గ్రామ సర్పంచ్ బరిలో స్వతంత్ర అభ్యర్థిగా పైసా రాజా శేఖర్ సోమవారం నామినేషన్ దాఖలు చేశారు ఈ సందర్భంగా గ్రామ ప్రజలు యువకులు, మహిళలు పెద్ద ఎత్తున ర్యాలీగా వెళ్తూ బ్రహ్మరథం పట్టారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇదే గ్రామంలో పుట్టి పెరిగా గ్రామ సమస్యలపై పూర్తిగా అవగాహన ఉన్న వ్యక్తిగా మీ ముందుకు వస్తున్నాను గ్రామ సమస్యలను పరిష్కరిస్తానని గ్రామాభివృద్ధికి కృషి తోడ్పడతానని గ్రామంలో గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని, ఇసారి ఆశీర్వదించి సర్పంచిగా గెలిపించండి అభివృద్ధి చేసి చూపిస్తానని పైసా రాజశేఖర్ గ్రామస్తులనుకోరారు.కార్యక్రమంలో గ్రామ ప్రజలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# వరికొయ్యలను కాల్చవద్దు..

# భూమిలో దున్నితే ఎన్నో ప్రయోజనాలు

### - పాలకుర్తి ఏడిఏ అజ్మీరా పరశురామ్ నాయక్



దేవరుప్పుల డిసెంబర్ 01 మేజర్ న్యూస్ (సూర్య): వరి కొయ్యలను కాలిస్తే పర్యావరణానికి తీవ్ర ముప్పు వాటిల్లుతుందని పాలకుర్తి ఏడిఏ అజ్మీరా పరశురామ్ నాయక్ అన్నారు. దేవరుప్పుల మండలంలోని సింగరాజుపల్లి గ్రామంలో హార్వెస్టర్ తో వరి పంటలను కోయించిన రైతుల పొలాలను సందర్శించి రైతులకు పలు సూచనలు చేశారు. వరి కొయ్యలను కాల్చడం వల్ల కలిగే నష్టాలు వరి కొయ్యలను కాల్చడం వల్ల పర్యావరణ కాలుష్యం పెరుగుతుంది. విపరీతమైన వేడితో భూమి సారాన్ని కోల్పోతుంది. దిగుబడి తగ్గిపోతుంది. పంటలకు అవసరమయ్యే పోషకాలు దెబ్బతింటాయని, మేలు చేసే సూక్ష్మజీవులు చనిపోయి పొలాల్లో ఉండే అనేక జీవరాసులు చనిపోయే ప్రమాదం ఉందని అన్నారు. దీని వల్ల ప్రకృతి సమతుల్యత దెబ్బతిని దిగుబడులు తగ్గుతాయని, ఆలస్యంగా కోతకు వచ్చే పంటలు కల్లాల దగ్గరే ఉంటే ధాన్యం కాలిపోయే ప్రమాదం ఉందని అన్నారు. భూమిలో కలియ దున్నితే ఎన్నో ప్రయోజనాలు వరి కొయ్యలను నెలలో కలియ దున్నడం వల్ల సేంద్రియ కర్బన్ శాతం పెరిగి దిగుబడులు ఐదు నుంచి 10 శాతం వరకు పెరిగే అవకాశం ఉందని, దూకి దున్నే సమయంలో సింగిల్ సూపర్ ఫాస్ట్ చల్లితే అవశేషాలు రెండు వారాల్లో మునిగి పోషకాలుగా అందుబాటులోకి వస్తాయని ఫలితంగా డీఏపీ వాడకం సగం వరకు తగ్గుతుందని, ఎకరాకు దాదాపు టన్ను ఎరువు తయారవుతుందన్నారు. మొక్కలకు రెండు శాతం నత్రజని నాలుగు శాతం ఫాస్పరస్ అదనంగా అందుతుందని, వీటితోపాటు జింకు, మ్యాంగనీస్, ఇనుము, కాల్షియం లాంటి సూక్ష్మ ధాతువులు అంది పంటకు మేలు చేకూరుస్తాయన్నారు. అలాగే భూమి నీటి నిల్వ సామర్థ్యం పెరుగుతుందన్నారు. కొయ్య కాళ్లను భూమిలో కలయదున్నితే గడ్డి ద్వారా పోషకాలు తిరిగి నేలకు చేరతాయని పొలం దున్నే పది రోజులు ముందు గడ్డిని పొలంలో పరిచి నీరు అందించాలి. తర్వాత ఎకరారకు 50 కిలోల సూపర్ ఫాస్పేట్ చల్లాలి. దీనితో భూమి దెబ్బతినడం నుంచి తప్పించడం కాకుండా భూమిలో సేంద్రియ పదార్థాలు స్థాయిని పెంచవచ్చుని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సాయి కిరణ్ రైతులు పాల్గొన్నారు.

# లేబర్ కోడ్‌లు కార్మిక వర్గానికి ఉరి తాళ్లు

### - ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్

కేసముద్రం,డిసెంబరు 1, మేజర్ న్యూస్ (సూర్య): కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్ లు కార్మిక వర్గానికి ఊరి తాళ్లుగా మారాయని ఏఐటీయూసీ మండల కార్యదర్శి మంద భాస్కర్ అన్నారు. సోమవారం కేసముద్రం మున్సిపాలిటీ కేంద్రంలో ఏఐటీయూసీ అనుబంధ ట్రాన్స్ పోర్ట్ హమాలి యూనియన్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మంద భాస్కర్ మాట్లాడుతూ.. కార్మిక వర్గం తమకు కార్మిక చట్టాలు కావాలని, హక్కులు కావాలని బ్రిటిష్ కాలంలోనే అనేక పోరాటాలు త్యాగాలు చేసిన ఫలితంగా కార్మిక చట్టాలు, హక్కులు ఏర్పడ్డాయి అన్నారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ కార్మిక చట్టాలపై దాడి చేసి, కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తుందన్నారు. కార్మిక వర్గాన్ని దోపిడీ చేసే విధంగా, కార్పొరేట్, పెట్టుబడి సంస్థలకు అనుకూలంగా ఉండే విధంగా కార్మిక చట్టాలను సవరణ పేరుతో సవరించి కాలగర్భంలో కలుపు తుందన్నారు. కార్మిక చట్టాలను నాలుకోడ్లుగా విభజించడం వలన కార్మిక వర్గానికి తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన లేబర్ కోడ్ ల వలన కార్మికులు సమ్మె చేసే హక్కు,రేట్లు పెంచమని అడిగే హక్కు,బోనస్ అడిగే హక్కు,పరిశ్రమలలో యూనియన్ పెట్టుకునే హక్కు లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎనిమిది గంటల పని దినాన్ని సవరించి 12 గంటల పని దినంగా కేంద్ర ప్రభుత్వం మార్చడం అత్యంత దుర్మార్గమని, అంతేకాకుండా కార్మికుల త్యాగాలను కించపరచడ మేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడ్ లను రద్దు చేయాలని మంద భాస్కర్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు మౌలానా, చంద్రయ్య, జిలాని, పయ్యావుల వెంకన్న, ఉప్పలయ్య, మహమూద్ పాషా, వెంకన్న, వీరయ్య, రమేష్,ఐలయ్య,వీరు తదితరులు పాల్గొన్నారు.




# సిఐటియు రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



కేసముద్రం,డిసెంబర్ 1, మేజర్ న్యూస్ (సూర్య): కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని దన్నసరి లో సిఐటియు అనుబంధ హమాలీ కార్మికుల ఆధ్వర్యంలో సోమవారం సిఐటియు రాష్ట్ర మహాసభల పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి జల్లే జయరాజు మాట్లాడుతూ.. కార్మికులకు వ్యతిరేకంగా కేంద్ర ప్రభుత్వం అమలు పరుస్తున్న నాలుగు లేబర్ కోడులను తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయవద్ద న్నారు. డిసెంబర్ 7 ,8 ,9 తేదీలలో సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు సభాధ్యక్షతన మెదక్ లో జరిగే సిఐటియు 5వ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని జయరాజు కార్మిక వర్గాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ మండల అధ్యక్షులు కేశ బోయిన సంపత్, పయ్యావుల కొమురయ్య, రాజు,రవి,తండ వీరన్న, సారంగం, అశోక్,అనిల్ ,గడ్డం వెంకన్న, జానీ,తార,కొండ లక్ష్మి, సారయ్య పాల్గొన్నారు.

# అవగాహనతో ఎయిడ్స్ ఆమడదూరం

### - టీఎస్‌జేయూ జిల్లా అధ్యక్షుడు నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను కార్తీక్



జనగామ సూర్య ప్రతినిధి డిసెంబర్ 1 మేజర్ న్యూస్): జనగామ : నివారణ తప్ప చికిత్స లేని ఎయిడ్స్ వ్యాధిని అవగాహనతో అరికట్టి ఆమడ దూరం తరిమికొట్టవచ్చునని తెలంగాణ స్టేట్ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా కమిటీ అధ్యక్షుడు ఉప్పలంచి నరేందర్ అన్నారు. సోమవారం జనగామ తెలంగాణ మైనారిటీ బాలుర రెసిడెన్షియల్ పాఠశాలలో ఎయిడ్స్ డే సందర్భంగా ప్రిన్సిపాల్ కుమారస్వామి అధ్యక్షతన జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోగ నిరోధక శక్తిపై దాడి చేసే హెచ్ఐవీ విచ్చలవిడి శృంగారం వల్ల సంక్రమిస్తుందన్నారు. వ్యాధిపై అవగాహన పెంచుకుని, నిగ్రహశక్తి కలిగి ఉండాలని కోరారు. యూనియన్ ఉపాధ్యక్షుడు జి.కృష్ణ హెచ్.ఐ.వి ఎయిడ్స్ పై మాట పాటతో అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఎయిడ్స్‌పై నిర్వహించిన వ్యాస రచన పోటీలోని విజేతలైన పి.మణికంఠ గౌడ్ (ప్రథమ), ఇరుగు అక్షిత్ (ద్వితీయ ), బి.వికాస్ (తృతీయ)కు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో మైనార్టీ కళాశాల ప్రిన్సిపాల్ పి.అనిల్ బాబు, యూనియన్ గౌరవ అధ్యక్షులు ఎం.శివకుమార్,కార్యనిర్వహణ కార్యదర్శులుగా తుంగ కౌశిక్, కోశాధికారి కొన్నె ఉపేందర్, సభ్యులు అఫ్రోజ్, ఓంకార్, అయిలా నర్సింహచారి, ఉపాధ్యాయులు పెట్లోజు సోమేశ్వరాచారి, ఉపాధ్యాయులు సైదులు, సందీప్, సల్మాన్, శంకరాచారి,మహేందర్ పాల్గొన్నారు.

# జిల్లా విద్యాశాఖ అధికారిగా రాజేశ్వర్



మహబూబాద్ 01 డిసెంబర్ మేజర్ న్యూస్ (సూర్య): జిల్లా నూతన విద్యాశాఖ అధికారిగా రాజేశ్వర్ సోమవారం బాధ్యతలు స్వీకరి ంచారు. ప్రస్తుతం డీఈవోగా పనిచేస్తున్న దక్షిణా మూర్తి విఆర్ఎస్ తీసుకొవడంతొ ఎడిగా విధులు నిర్వహిస్తున్న రాజేశ్వర్‌ను విద్యాశాఖ అధికారిగా నియమించారు.

# ఆయుష్మాన్ హాస్పిటల్ నందు అరుదైన కపాల(తల ఎముకల) శస్త్రచికిత్స

జనగామ టౌన్ డిసెంబర్ 1మేజర్ న్యూస్ సూర్య : జనగామలో అరుదైన కపాల తల ఎముకల శస్త్ర చికిత్సను ఆయుష్మాన్ హాస్పిటల్ వైద్య బృందం విజయవంతంగా పూర్తిచేసింది. తిరుమలగిరి ప్రాంతానికి చెందిన 25 సంవత్సరాల ప్రవీణ్ అనే యువకుడు గొడవలో తీవ్ర గాయాలతో ఆస్పత్రికి చేరగా, అతనికి కన్నుల చుట్టూ నలుపు, ముక్కు నుండి రక్త స్రావం వంటి లక్షణాలు కనిపించాయి. వైద్యులు నిర్వహించిన పరీక్షల్లో మెదడు సమీపంలోని తల ఎముకలు మూడు చోట్ల విరిగినట్లు గుర్తించారు.కార్పొరేట్ ఆసుపత్రుల్లో మాత్రమే సాధ్యమయ్యే ఈ క్లిష్టమైన శస్త్ర చికిత్సను, జనగామలోనే ఆయుష్మాన్ హాస్పిటల్ వైద్యులైన డాక్టర్ పోకల సతీష్, డాక్టర్ అభిలాష్, డాక్టర్ మాచర్ల బిక్షపతి, డాక్టర్ కిరణ్, డాక్టర్ జూయిలీ మరియు వారి బృందం ఈరోజు ఉదయం సమర్థవంతంగా నిర్వహించారు. రోగి తల మొత్తం ఓపెన్ చేసి విరిగిన ఎముకలను సరైన స్థానంలో అమర్చి మూడు చోట్ల స్క్రూలుతో బిగించి ఆపరేషన్ విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం ప్రవీణ్ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.జనగామ వంటి పట్టణంలో సాధారణ రుసుముతో ఇలాంటి అరుదైన శస్త్ర చికిత్సను చేయగలగడం ఆస్పత్రి సామర్థ్యానికి నిదర్శనమని హాస్పిటల్ యాజమాన్యం పేర్కొంది. ఆస్పత్రి మొదటి వార్షికోత్సవ సందర్భంగా ఈ విజయవంతమైన ఆపరేషన్ తమ బృందం ప్రతిభకు నిదర్శనమని మేనేజింగ్ డైరెక్టర్ జైన రమేష్ తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి క్లిష్ట శస్త్ర చికిత్సలను మరింత ప్రగతిశీలంగా అందిస్తామని హామీ ఇచ్చారు.ఆరోగ్య సమస్యల కోసం ప్రజలు జనగామ ఆయుష్మాన్ హాస్పిటల్ ను సంప్రదించాలని యాజమాన్యం కోరుతోంది.



# గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తా దీవించండి

## - జంగిటి సంగీత విద్యానాథ్



బచ్చన్నపేట డిసెంబర్ 1మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని పడమటి కేశపూర్ గ్రామ పంచాయతీ ఎన్నికల్లో రాజకీయ జోష్ కొనసాగుతోంది. గ్రామ కాంగ్రెస్ తరఫున జంగిటి సంగీత, విద్యానాథ్ తన నామినేషన్ దాఖలు చేశారు. ఈ కార్యక్రమానికి పార్టీ కార్యకర్తలు, స్థానిక నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విద్యానాథ్‌కు మద్దతు తెలిపారు.నామినేషన్ అనంతరం జంగిటి సంగీత విద్యానాథ్ మాట్లాడుతూ, గ్రామ అభివృద్ధే తన లక్ష్యమని, తాగునీరు, రహదారులు, వ్యవసాయ సౌకర్యాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టనున్నట్లు తెలిపారు. గ్రామంలో పలు సామాజిక కార్యక్రమాలు చేశానని పేర్కొన్నారు. ప్రజలు ఆశించిన మార్పు తీసుకురావడమే తన లక్ష్యమని పేర్కొన్నారు.గ్రామంలో ఎన్నికల వేడి పెరుగుతున్న నేపథ్యంలో జంగిటి సంగీత, విద్యానాథ్ నామినేషన్ కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ కార్యక్రమంలో గ్రామములోని ప్రజలు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# వరదల కారణంగా తెగిపోయిన దెబ్బతిన్న కెనాల్ కాలువను సందర్శించిన అభిగౌడ్







జనగామ టౌన్ డిసెంబర్ 1మేజర్ న్యూస్ సూర్య భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర రీజినల్ ట్రాన్స్పోర్ట్ అథారిటీ మెంబర్ చిలువేరు అభి గౌడ్ జనగామ మరియు చిటకోడూరు మధ్య ఉన్న ప్రధాన రహదారిపై వరదల కారణంగా తెగిపోయిన (దెబ్బతిన్న) వంతెన (కెనాల్ కాలువ) ప్రాంతాన్ని కాంగ్రెస్ నాయకులతో మరియు గ్రామ అభివృద్ధి కోసం కృషి చేసే నాయకులతో కలిసి సందర్శించారు.జనగామ జిల్లా లో గతంలో వచ్చిన వరదల కారణంగా కాలువ కొట్టుకుపోవడంతో ప్రజలు పడుతున్న తీవ్ర ఇబ్బందులను స్థానిక గ్రామస్తులు, చుట్టుపక్కల ప్రజలు ఎంపీ దృష్టికి తీసుకువచ్చారు.ఈ విజ్ఞప్తిని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి వ్యక్తిగతంగా తీసుకుని, ప్రజల సమస్యను ఏ రకంగానైనా పరిష్కరించాలనే సదుద్దేశంతో ఉన్నారని అభి గౌడ్ తెలిపారు. ప్రజల కష్టాలను తన కష్టంగా భావించే వ్యక్తి భువనగిరి ఎంపీ అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా, స్థానిక నాయకులతో కలిసి పరిస్థితిని పరిశీలించిన అభి గౌడ్ మాట్లాడుతూ ఈ విషయంలో ఎం.పీ ప్రత్యేక శ్రద్ధ పెట్టి దీనిపై సంబంధిత అధికారులతో మరియు మంత్రి తో మాట్లాడి, ఈ సమస్యను త్వరలోనే పూర్తి చేయడానికి కృషి చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భాస్కర్ , యాసరపు కర్ణాకర్ , బాల్ని ఉమాపతి గౌడ్, సింగరి ప్రశాంత్ కమలాకర్ తిరుపతి యాదవ్ మరియు గ్రామ పెద్దలు వివిధ పార్టీల నాయకులు పాల్గొనడం జరిగింది .

# కన్న ఊరు రుణం తీర్చుకునేందుకు నేను సిద్ధం

- అభివృద్ధికి పరుగులు పెట్టిస్తా
- అభివృద్ధి, పారదర్శక పాలనే లక్ష్యంగా మీ బిడ్డగా వస్తున్నా ఆదరించండి
- బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి చెరుకు కార్తీక్



లింగాలఘణపురం డిసెంబర్ 1 మేజర్ న్యూస్ (సూర్య) : లింగాలఘణపురం మండలంలోని వడిచెర్ల గ్రామ పంచాయతీ స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియలో భాగంగా, సర్పంచ్ పదవికి చెరుకు కార్తీక్ అధికారికంగా నామినేషన్ దాఖలు చేశారు.నామినేషన్ దాఖలు అనంతరం చెరుకు కార్తీక్ మాట్లాడుతూ గ్రామంలో అభివృద్ధి, పారదర్శక పాలన, ప్రజాసేవే తమ లక్ష్యమని స్పష్టం చేశారు సమగ్ర అభివృద్ధి వడిచెర్ల గ్రామపంచాయతీ నీ సంపూర్ణ అభివృద్ధి దిశగా ముందుకు తీసుకువెళ్తానని చెప్పారు గ్రామంలో తాగునీరు, డ్రైనేజీ, అంతర్గత రహదారులు, యువతకు ఉపాధి అవకాశాలు వంటి అంశాలను ప్రాధాన్యంగా తీసుకుంటామని వివరించారు ప్రజల ఆశలు, అభీష్టాలకు నిలువెత్తు ప్రతినిధిగా నిలుస్తామన్న నమ్మకంతో ముందుకు సాగుతున్నామని, గ్రామస్థులు తమ ఓటుతో అభివృద్ధికి పాలుపంచుకుంటారని విశ్వాసం వ్యక్తం చేశారు. అలాగే యువత, మహిళలు, రైతుల సమస్యలు పరిష్కారమయ్యేలా గ్రామ పాలన ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రజలతో కలిసి, ప్రజల కోసం పని చేస్తా అని చెరుకు కార్తీక్ అన్నారు.

# అభివృద్ధిని చూసి ఓటు వేయండి

## - అర్జుల సంపత్ రెడ్డి
## - ముక్కెర బుచ్చిరాజు యాదవ్
## - నూకల కృష్ణమూర్తి





తరిగొప్పుల డిసెంబరు 1 మేజర్ న్యూస్ సూర్య : ప్రజలకు అందుబాటులో ఉండి అభివృద్ధి చేసిన వారికే అవకాశాన్ని ఇవ్వాలని తెలంగాణ సీడ్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ అర్జున సంపత్ రెడ్డి అన్నారు సోమవారం రోజున మండలంలోని అబ్దుల్ నాగారం గ్రామపంచాయతీ టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా తాళ్లపల్లి రాజేశ్వర్ గౌడ్ నామినేషన్ వేయించి బలపరిచారు వారు మాట్లాడుతూ ప్రజాసేవ చేయడంలో తళ్లపల్లి రాజేశ్వర్గౌడ్ ముందు వరుసలో ఉన్నారని అటువంటి వ్యక్తిని స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ గా గెలిపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వారి సూచించారు అంకుషాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిగా నాగపురి రమ్య కిషన్ గౌడ్ నామినేషన్ వేశారు వీరికి బలపరిచేందుకు మాజీ సర్పంచ్ ముక్కెర బుచ్చిరాజు యాదవ్ మరియు నూకల కృష్ణమూర్తి నాగపూరి రమ్యతో వెళ్లి అధికారులకు నామినేషన్ పత్రాలు సమర్పించారు టిఆర్ఎస్ అభ్యర్థి నాగపురి రమ్య కిషన్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని వారు పిలుపునిచ్చారు.